నవతెలంగాణ

1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం 3 మే 2023

వడ్ల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

ఏఐకేఎస్ రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-చేర్యాల

వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, వడగండ్ల వర్షానికి నష్టపోయిన రైతంగానికి ఎకరాకు 30 వేల నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి వడగండ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఏఐకేఎస్ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ఎస్.కె ఆరిఫాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అందె అశోక్ మాట్లాడుతూ ఆరుగాలం ఎంతో కష్టపడి పండించిన వరి పంట ఇటీవల కురిసిన వడగండ్ల వర్షానికి పూర్తిగా నేలరాలడంతో రైతంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతంగానికి ఎకరానికి 30 వేల చొప్పున పరిహారం చెల్లించి అన్ని విధాల ఆదుకోవాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి 20 రోజులు గడుస్తున్నా నేటి వరకు కొనుగోళ్లను ప్రారంభించకపోవడం కారణంగా వర్షానికి తడిసి ముద్దయి మొలకెత్తుతున్నాయన్నారు. తేమ లేకుండా తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలన్నారు. అధికార యంత్రాంగం, ప్రభుత్వం స్పందించి వెంటనే మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోళ్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఈరి భూమయ్య, మండల నాయకులు రామగళ్ళ నరేష్, బండారి సిద్దయ్య, గూడెపు సుదర్శన్, సిద్ధిరాం భద్రయ్య, జింకల బాలమల్లు, బూర సీతారామయ్య, కడుదూరి పుల్లారెడ్డి, తిగుల్ల కనకయ్య, పొన్నబోయిన కనకయ్య, చెవిటి బాలయ్య, తిగుళ్ల రాకేష్, రజిత, మల్లవ్వ, కనకవ్వ, పోచవ్వ, మమత, లక్ష్మీ రైతులు పాల్గొన్నారు.



ఐక్య పోరాటాలతోనే హక్కుల సాధన

సీపీఐ(ఎం) జిల్లా నాయకురాలు బాలమణి

నవతెలంగాణ-రామాయంపేట



అన్ని రంగాల కార్మికులు ఐక్యంగా పోరాటాలు చేస్తేనే కార్మికుల హక్కులు సాధించుకుంటామని సీపీఐ(ఎం) జిల్లా నాయకురాలు బాలమణి అన్నారు. మేడే వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కార్మిక అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారంలో ఉన్న ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరస్తున్నాయని ఆమె ఆరోపించారు. స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్లయినా కార్మిక వర్గాలు కడుపునిండా తిండి తినలేని పరిస్థితి నెలకొందన్నారు. ఎక్కువగా కార్మిక వర్గాలు ఉపయోగించుకునే ప్రభుత్వ విద్య, వైద్య వ్యవస్థను పటిష్ట పరచాలని ఆమె డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను సాధించుకోవడానికి ఐక్య పోరాటాలు శరణ్యం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల కమిటీ కన్వీనర్ పాత నరేష్, బండారి శ్రీనివాస్, బెస్త శ్రీనివాస్, రాజేష్, గిరి గౌడ్, సలీం, కలీమ్, మల్లారెడ్డి,రాజాగౌడ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

బిల్లులు ఇవ్వండి సీఎం సారూ..

నవతెలంగాణ-చేగుంట

ఉమ్మడి చేగుంట మండలం చెట్ల తిమ్మాయిపల్లి సర్పంచ్ కారంతోడు మోహన్ రాథోడ్ 21 సంవత్సరాల వయసుకే సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేద్దామని రాజకీయాల్లోకి వచ్చిన వెంటనే కారంతోడు మోహన్ రాథోడ్‌ను చెట్ల తిమ్మాయిపల్లి ప్రజలు సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. సర్పంచ్‌గా ఎన్నికైన వెంటనే ఎంతో ఉత్సాహంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక నానా అవస్థలు పడుతున్నారు. మంగళవారం సర్పంచ్ కారంతోడు మోహన్ రాథోడ్ మండల పరిషత్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ తాను ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. అప్పులు చేసి రూ.18 లక్షల అభివృద్ధి పనులు చేశారని తెలిపారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక 30 గుంటల భూమిని అమ్ముకున్నట్లు తెలిపారు. ఎస్ఆర్ఈజీఎస్ కింద రూ.పది లక్షలు ఇటీవల తిరిగి వెళ్లిపోయాయని తెలిపారు. గ్రామానికి పల్లె దవాఖాన మంజూరైనా ప్రొసీడింగ్స్ ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేకుంటే ఆత్మహత్యలే శరణ్యమని తెలిపారు.



సర్పంచ్, ఎంపీటీసీలు రాజీనామా చేసేనా?

నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్

గ్రామా పంచాయతీల అభివృద్ధి కోసం పనులు చేసి నిధులు రాక నిధుల విడుదలపై ఇటీవల సమావేశమైన సర్పంచులు ఎంపీటీసీలు ఎమ్మెల్యే తీరు, పార్టీ అధిష్టానం తీరును నిరసిస్తూ మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. సమావేశంలో 24 అంశాలపై చర్చించుకున్నారు. గ్రామాలకు వచ్చే పెండింగ్ నిధులు ఇప్పించకుంటే పార్టీ పదవులకు, తమపదలకు రాజీనామా చేస్తామని తీర్మానం చేసి ఎంపీపీ లకావత్ మానసకు లేక ఇచ్చారు. పది రోజులలో పెండింగ్ నిధులను విడుదల చేయాలని లేదంటే రాజీనామాలు చేస్తామని సర్పంచులు ఎంపీటీసీలు గత నెల 20న ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. పది రోజుల గడువు పూర్తవుతుండటంతో సర్పంచులు ఎ



ఎంపీటీసీలు రాజీనామా చేస్తారా లేదా అనే ఉత్కంఠతో ప్రజలు చూస్తున్నారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా సమావేశమైన ఎంపీటీసీ, సర్పంచ్‌లను పలువురు నాయకులు బుజ్జగించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. సర్పంచ్, ఎంపీటీసీలతో ఎలాంటి ఒప్పందాలు జరిగాయని, ఏమైందని తెలియాల్సి ఉంది. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు రాజీనామా చేస్తామన్న మాట మీద నిలబడతారా లేదా అనే విషయంపై ప్రజలు ఆసక్తికరంగా వేచి చూస్తున్నారు.

రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

నవతెలంగాణ రేగోడు



ఐదు రోజులుగా మెదక్ జిల్లాలో అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి సర్దార్ కోరారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల చొప్పున పంట నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు.

నవ తెలంగాణ మెదక్ టౌన్: గత ఐదు రోజులుగా జిల్లాలో అకాల వర్షాలు కురవడం వల్ల వరి, మొక్కజొన్న, జొన్న, ఉల్లిగడ్డ, ఉద్యానవన పంటలు మామిడి, కూరగాయలు, మరి ఇతర పంటలు నష్టపోయినట్లు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి సర్దార్ అన్నారు. నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం వెంటనే చెల్లించాలని కోరారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

పట్టణాల్లో రోడ్లు అధ్వానం

- గుంతలు, నీటి కుంటల్లా వీధిరోడ్లు
- ప్రధాన రహదారుల వెంట లోతైన గుంతలు
- సంగారెడ్డిలో నాసిరకంగా డ్రైయినేజీ పనులు
- పటాన్‌చెరు బస్టాండ్ ముందు గంతలు
- బొల్లారంలో నరక ప్రయాణం
- తరచూ ప్రమాదాలు.. ప్రాణాలు కోల్పోతున్న వైనం

నవతెలంగాణ-మెదక్
ప్రాంతీయ ప్రతినిధి

రోడ్ల నిర్మాణం, మరమ్మతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ పరిధిలోని రోడ్లతో పాటు మున్సిపాలిటీల్లో ఇంటర్నల్ రోడ్ల నిర్మాణం కోసం కూడా నిధులిచ్చారు. సంగారెడ్డి జిల్లాలోని ఎనిమిది మున్సిపాలిటీ లున్నాయి. వీటిల్లో ప్రధాన రహదారులతో పాటు ఇంటర్నల్ రోడ్లు కూడా పాడయ్యాయి. పూర్తి స్థాయిలో సీసీ రోడ్లు వేయకపోవడంతో పాత రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. గుంతలు గుంతలుగా మారాయి. సంగారెడ్డి, బొల్లారం, అమీన్‌పూర్, నారాయణఖేడ్, జహీరాబాద్, ఆందోల్, తెల్లాపూర్, సదాశివపేట మున్సిపల్‌లో రోడ్లు అధ్వానంగా మారాయి.

అధికారుల నిర్లక్షం

సంగారెడ్డి జిల్లాలో పలు మున్సిపాలిటీలతో పాటు మేజర్ గ్రామ పంచాయతీల్లో అధికారుల నిర్లక్షం వల్ల రోడ్లన్నీ అధ్వాన్నంగా మారాయి. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో 38 వార్డులున్నాయి. అన్ని వార్డుల్లో వివిధ కాలనీల రోడ్లు ధ్వంసమయ్యాయి. కొత్త బస్టాండ్ నుంచి రాజంపేట రోడ్డు గుంతలమయంగా మారింది. ప్రధాన రోడ్డు నుంచి వైన్‌షాప్ పక్కన నిత్యం నీరు చేరు కుంట మాదిరిగా ఉంటుంది. అటే వైపు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది. వర్షం పడితే ఆ రోడ్డు వెంట వెళ్లడం కష్టంగా మారింది. 37 వార్డు పరిధిలోని వీరభద్రనగర్‌లో బాలాజీ స్వీట్ హౌస్ నుంచి ఇన్‌కంటాక్స్ ఆఫీస్ వరకు పొడవు రోడ్డుతో పాటు ఐదు అడ్డం రోడ్లు గుంతలుగా మారాయి. డ్రైయినేజీ వ్యవస్థ దెబ్బతినడంతో కొత్తపైపులు వేయడంతో పాటు సీసీ వేసేందుకు నిధులు మంజూరయ్యాయి. పనులు చేపట్టి కూడా నాలుగు నెలలు దాటింది. ఇప్పటికీ ఆ రోడ్లు నడవడానికి కూడా వీలులేని పరిస్థితి ఉంది. వరుసగా వర్షాలు కురుస్తుండడంతో బురద, నీరు నిల్వ ఉండడంతో ఇంట్లోంచి బయటికి వెళ్లలేని ఇబ్బందిగా మారింది. సదరు కాంట్రాక్టర్ పనుల్ని చేయడంలో శ్రద్ధ చూపట్లేదు. డ్రైయినేజీ పనుల్లో నాణ్యత పాటించలేదు. హెచ్‌డీ పైపుల బదులు పీవీసీ పపులు వేశారు. నాణ్యతలేని ఇటుకలు, పగిలిన సిమెంట్ పైపులు వేసి మమా అనిపించారు. నాసిరకం పైపులేసి గుంతలు పూడ్చి వదిలేశారు. మ్యాన్‌హెూల్స్ పగులుతున్నాయి. ఇంత వరకు సీసీ వేయకపోవడంతో ఆ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు మున్సిపల్ డీఈ, అధికారులు పరిశీలించినా పనుల్లో నాణ్యత పెరగలేదు. పైగా సకాలంలో పనులు పూర్తి కాలేదు. 28వ వార్డులోని సాయినగర్ కాలనీ ప్లే స్కూల్ నుంచి నారాయణరెడ్డి కాలనీ వరకు వెళ్లే దారి అధ్వాన్నంగా మారింది. వర్షం నీరు చేరి గుంతలుగా మారింది. పోతిరెడ్డిపల్లి నుంచి కొత్లాపూర్ రోడ్డు సీసీ రోడ్డు వేసి అంచుల వెంట మొరం పోయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. పట్టణంలోని నాల్సాబ్‌గడ్డ ఇతర కాలనీల్లో రోడ్లన్నీ అధ్వానంగా ఉన్నా అధికారులు పట్టించుకోవంలేదు. పటాన్‌చెరు పట్టణంలోని బస్టాండ్ ఎదుట రోడ్డు లోతైన గుంటలు పడినా మరమ్మతులు చేయట్లేదు. బొల్లారం, బొంతపల్లి, పాశమైలారం పారిశ్రామిక ప్రాంతాల్లో రోడ్లు పెద్ద పెద్ద గుంతలుగా మారాయి. ఆ రోడ్లపై కార్మికులు కంపెనీలకు డ్యూటీలకు వెళ్లెడమంటే నరకంగా మారింది.

చిన్న పెద్ద తేడా లేదు. రోడ్లన్నీ అధానంగా మారాయి. ఏ గుంతలో పడి ప్రమాదానికి గురవుతామో అనే భయాందోళనతో వాహనదారులు జంకుతున్నారు. అసలే గతుకుల రోడ్లు.. ఇటీవల భారీ వర్షాలు కురుస్తుండడంతో వరద నీరు చేరి గుంతలు ఏర్పడ్డాయి. నీరు నిలిచి కుంటల్ని తలపిస్తున్నాయి. వర్షం పడిందంటే జనం రోడ్లెక్కడమే కష్టంగా మారింది. ఐదారు రోజుల పాటు బురదమయంగా ఉంటుండడంతో వాహనదారులు, జనం ఇబ్బందులు పడుతున్నారు. గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు.



ద్విచక్రవాహనాలపై ప్రయాణించే వాళ్లు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. పదులు సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరిగి మృత్యువాత పడ్డారు. అనేక మంది తీవ్ర గాయాలపాలయ్యారు. పారిశ్రామిక వాడల్లో నిత్యం భారీ వాహనాలు నడుస్తుండడం వల్ల రోడ్లు పాడవుతున్నాయి. ఆ కంపెనీల ద్వారా వచ్చే ఆదాయం మున్సిపాలిటీ ఆయా గ్రామ పంచాయతీలకు వస్తున్నా రోడ్ల మరమ్మతులు మాత్రం చేయట్లేదు. జహీరాబాద్ పట్టణంలోని వివిధ కాలనీల్లో రోడ్లు చెడిపోయాయి. బురదనీరుతో ఆయా కాలనీల ప్రజలు రోడ్లపై వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలొస్తే వర్షపు వరదనీరు చేరి రోడ్లన్నీ జలమయమవుతున్నాయి. ఆందోల్ పట్టణంలో వివిధ కాలనీల్లో రోడ్ల ఇరుగ్గా ఉండడమే కాకుండా డ్రైయినేజీ వ్యవస్థ సరిగ్గా లేదు. బస్టాండ్‌తోపాటు ప్రధాన రోడ్డు వెంట పెద్ద డ్రైయినేజీ ఉంది. రోడ్డు అంచుల్లో గుంతలు పడ్డాయి. ద్విచక్రవాహనదారులు ఆ గుంతల వల్ల ప్రమాదాలకు గురవుతున్నారు.

రోడ్డు పనుల్లో నాణ్యతతో వెంటనే పూర్తి చేయాలి
హనుమంతు, వీరభద్రనగర్‌కాలనీ



వీరభద్రానగర్ కాలనీలో చేపట్టిన రోడ్డు, డ్రైయినేజీ పనుల్ని నాణ్యతతో చేయాలి. కాంట్రాక్టర్ ఇప్పటికే చేసిన పనుల్లో నాణ్యత లోపించింది. హెచ్‌డీ పైపులు వేయాల్సి ఉండగా పీవీసీ పైపులు వేశారు. సిమెంట్ పైపులు కూడా పగులు పట్టినవే వేశారు. మ్యాన్‌హెూల్‌కు వాడిన ఇటుక నాణ్యతలేకపోవడంతో మనుషులు నడిస్తే అవి పగిలిపోతున్నాయి. నాణ్యత లేకుండా పనులు చేసినందున కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి. బిల్లులు ఆపాలి. సీసీ పనుల్ని నాణ్యతగా చేయించాలి. మున్సిపల్ అధికారులు రోడ్డు పనుల్ని వెంటనే పూర్తి చేయించాలి.



కొత్లాపూర్ రోడ్డు దుస్థితి



పటాన్‌చెరు బస్టాండ్ ఎదుట కోతకు గురైన తారురోడ్డు



సాయినగర్ కాలనీ

మామిడియాలలో ఎగిరిన సీఐటీయూ జెండా



నవతెలంగాణ ములుగు

మేడే వారోత్సవాల్లో భాగంగా ములుగు మండలం తునికి బొల్లారం ఆర్ అండ్ ఆర్ కాలనీలో సీఐటీయూ జెండాను ములుగు మండల అధ్యక్షుడు నగేష్ ఎగురవేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత ఉండాలని బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమస్యల పరిష్కారం కోసం మే డే స్ఫూర్తితో పోరాటం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మల్లేష్ వీరేశం నర్సింలు యాదగిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో అంబలి కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-దుబ్బాక



దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 17వ వార్డులో సీఐటీయూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు జి.భాస్కర్, దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్‌లతో కలిసి వార్డు కౌన్సిలర్ పులిగారి కల్పన ఎల్లం మంగళవారం ప్రారంభించారు. మేడే వారోత్సవాల్లో భాగంగా అమరవీరుల శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దుబ్బాక ప్రజలు ఈ అంబలి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సిఐటియు నాయకులు బత్తుల రాజు, శ్రావణ్, సాజిత్, నర్సింలు, మైపాల్, యాదయ్య, పలువురున్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవ తెలంగాణ-మద్దూరు



ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరి మల్లేశం అన్నారు. దూల్మిట్ట మండలంలోని జాలపల్లి దూల్మిట్ట పిఏసిఎస్ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఏసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డితో కలిసి మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని రైతుల కష్టం తెలిసిన వ్యక్తి కాబట్టే రైతులు అడగకముందుకే రైతులకు రైతుబంధు రైతు బీమా వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడు అని ఆయన అన్నారు ఇటీవల కురిసిన వడగండ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రతి ఒక్కరిని సీఎం కేసీఆర్ ఆదుకుంటాడని ప్రతి ఎకరాకు పదివేల రూపాయల నష్టపరిహారం చెల్లిస్తారని ఆయన తెలిపారు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మంద యాదగిరి పీసెస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి సర్పంచులు దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి చొప్పరి వరలక్ష్మి సాగర్ దోమ బాలమణి బాలకృష్ణ తాళ్లపల్లి రాజమ్మ ఎంపిటిసి చేట్కూరి కళ్యాణి కమలాకర్ యాదవ్ బి ఆర్ ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఇమ్మడి సంజీవరెడ్డి మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మా వెంకట్ గౌడు టిఆర్ఎస్ జిల్లా నాయకులు నారోజు శ్రీనివాస్ చేర్యాల మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ కృష్ణ సీఈవో బోయిని శ్రీధర్ సీసీ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

నవతెలంగాణ-సంగారెడ్డి



'భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం' అని.. వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తుల ఐక్యత దేశానికి దిక్సూచి అని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి. ప్రకాష్ రావు అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని ఐబిలో మంగళవారం సీపీఐ ప్రజా చైతన్య యాత్రను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలకు ఓ శాపంలా మారిందన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు, 2022 సంవత్సరం కల్లా దేశంలో ఏ ఒక్కరికి కూడా ఇల్లు లేకుండా ఉండబోదని చెప్పిన బీజేపీ హామీల అమలు ఏమైందని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేట్ వ్యక్తులకు, అదానీ, అంబానీలకు అప్పనంగా కట్టబెడుతున్నారని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యవసరసర ధరలు విపరీతంగా పెంచి సామాన్యుల నడ్డీ విరుస్తున్నారన్నారు. నిత్యం మతం, కులం పేరిట చిచ్చులు రేపుతూ.. దళితులు, మైనారిటీలు, క్రిస్టియన్ల పైన దాడులను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఇది మహిళా వ్యతిరేక ప్రభుత్వం అని మండిపడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో భారత దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయాల కోసం ఎర్రజెండా కషి చేస్తున్నదన్నారు. సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జలాలుద్దీన్ జిల్లా కార్యవర్గ సభ్యులు తాజుద్దీన్ ఎం.ఏ. రెహమాన్, మహబూబ్ ఖాన్, సునీత, పన్యాల వజీర్ బేగ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ముస్తఫా, చింత గంగయ్య, అనురాధ, ఆర్. లక్ష్మి, మహేష్, మోహన్, వరలత, పోచమ్మ, నిర్మల, పద్మ సువర్ణ పాల్గొన్నారు.

జీవో 58, 59 ప్రకారం భూ క్రమబద్ధీకరణకు గడువు పొడగింపు

జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్.

నవతెలంగాణ-కొండపాక

జిల్లాలో జీఓ నెం.58, 59 ద్వారా పేదల ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణకు మే 2 నుంచి మే 31 వరకు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం మరొక అవకాశం కల్పించిందని, ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణ కొరకు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో మీసేవ ద్వారా మే 31 వరకు దరఖాస్తులను సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 58, 59 ప్రకారం ప్రభుత్వ ఆక్రమిత భూములలో ఇండ్లు నిర్మించుకున్న పేదల ఇండ్ల స్థలాలను క్రమబద్ధీకరించి, హక్కులను కల్పించాలని ప్రభుత్వం మరో నెలరోజుల గడువు పెంచుతూ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పేర్కొన్నారు.



ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఈ నెల 5న సమీకృత జిల్లా కార్యాలయ సముదాయానికి సమీపంలో ఆక్సిజన్ పార్క్‌లో హరితనిది కింద ఏర్పాటు చేసిన నర్సరీ, ఫారెస్ట్ బిట్ ఆపిసర్ల వసతి గృహాల ప్రారంభోత్సవాల సందర్భంగా చేయ్యాల్సిన ముందస్తు ఏర్పాట్ల గురించి మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రారంభోత్సవ ఏర్పాట్లు శిలా ఫలకాలను సుందరంగా ముస్తాబు చేయాలని డీఎఫ్ఓ శ్రీనివాస్‌కు తెలిపారు. నర్సరిలో చూడ్డానికి అందగా కనిపించేలా పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రంగా ఉంచాలన్నారు. మంత్రి నిర్వహించె సభ ఏర్పాట్లు పరిశీలించారు. వాహనాలు పార్కింగ్, స్టేజ్ టేంట్, సౌండ్, కరెంట్ కోసం జనరేటర్లను, అందరికీ భోజన ఏర్పాట్లు చెయ్యాలని అధికారులకు తెలిపారు. కలెక్టర్ వెంట డిఎఫ్ఓ శ్రీనివాస్, డిఏం అండ్ హెచ్ఓ డా. కాశీనాథ్, మాజీ మునిసిపల్ చైర్మన్ రాజనర్సు, మంత్రి ఓఎస్డి బాలరాజు తదితరులు ఉన్నారు.

స్థల వివాదంలో ఇద్దరి మధ్య ఘర్షణ

పోలీస్ స్టేషన్‌లో ఇరువురి ఫిర్యాదు

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలోని ఓ స్థల విషయంలో ఇరు వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. ఒకరిపై మరొకరు దాడి చేసుకోవడంతో పలువురికి గాయాలయ్యాయి. జోగిపేట సీఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణానికి చెందిన సయ్య మహేష్ డీఎస్పీగా హైదరాబాద్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. అయితే జోగిపేట పట్టణంలోని 174లో గల స్థల విషయంలో వేరే వారితో ఆయనకు గత కొంతకాలంగా వివాదం జరుగుతున్నది. ఈ క్రమంలో మహేష్, అతడి కుమారుడు తేజలు ఆ స్థలంలో మంగళవారం ఉదయం నిర్మాణాలు చేపట్టారు. అయితే అక్కడికి చేరుకున్న హనుమంతరావుపేట సంపత్‌గౌడ్, సాయినాథ్‌గౌడ్‌లు వారితో మాట్లాడుతుండగా.. మాటా మాటా పెరిగింది. దీంతో కొద్దిసేపు ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో.. సంపత్ తలకు, కాలు, చేయి, దవడకు గాయాలు కాగా, అతని సోదరుడు సాయినాథ్ కు తలకు గాయాలయ్యాయి. వీరిని వెంటనే జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అలాగే సయ్య మహేష్, అతని కొడుకు తేజాలను సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి చికిత్సల నిమిత్తం పంపించారు. ఘటనా స్థలాన్ని సిఐ నాగరాజు నేతత్వంలో పోలీసులు పరిశీలించారు. ఈ ఘర్షణలో డీఎస్పీ మహేష్, అతని కొడుకు తేజాలు తమపై ఇనుప రాడు, నేకల్ పంచుతో దాడి చేశారని జోగిపేట సిఐ నాగరాజుకు ఫిర్యాదు చేశారు. తమపై కూడా రామా గౌడ్, ప్రవీణ్ గౌడ్, సంపత్ గౌడ్, ప్రదీప్ గౌడ్‌లతోపాటు పదిమంది దాడి చేసినట్లు సయ్య మహేష్ ఫిర్యాదు చేసినట్లు సీఐ తెలిపారు. ఇరువురి నుంచి ఫిర్యాదులు తీసుకొని విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని సిఐ నాగరాజు తెలిపారు.





నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

రైతు సంఘం రాష్ట్ర నాయకులు జి.జయరాజు

నవతెలంగాణ-సంగారెడ్డి

అకాల వర్షాలకు నష్టపోయిన ఉల్లి, పండ్ల తోటలు, కూరగాయల రైతులను ఆదుకోవాలని.. ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని కోరారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా హార్టికల్చర్ ఆఫీసులో అసిస్టెంట్ హార్టికల్చర్ ఆఫీసర్ అబ్దుల్ సత్తార్ అహ్మద్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. జిల్లాలో గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాలకు ఉల్లి, మామిడి, వివిధ రకాల పండ్ల తోటలు, కూరగాయల తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. కష్టపడి పండించిన పంటలు చేతికి వచ్చే సమయానికి అకాల వర్షంతో నేల పాలయ్యాయని ఆవేదం వ్యక్తం చేశారు. ఇంత నష్టం జరిగినా.. హార్టికల్చర్ అధికారులు నుంచి కానీ వ్యవసాయ శాఖ అధికారులు కానీ అంచనా వేయకుండా.. ఒకరిపై ఒకరు చెబుతూ తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారన్నారు. పెద్ద ఎత్తున కురిసిన వర్షాలకు సదాశివపేట మండలంలో ఉల్లి పంట పెద్ద మొత్తంలో నీళ్లలోనే మునిగిపోయిందని.. దీంతో లక్షల రూపాయల పెట్టుబడి నీటి పాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకో పక్క చేతికి వచ్చిన ఉల్లిని మార్కెట్లోకి తీసుకుపోతే రూ.200 నుంచి 400 మాత్రమే ధర పలుకుతున్నదన్నారు. ఉల్లి రైతులను వెంటనే ఆదుకోవడానికి ఎకరానికి రూ.25 వేల చొప్పున నష్టపరిహారం వెంటనే చెల్లించాలన్నారు. అదేవిధంగా మార్కెట్లో కనీస మద్దతు ధర క్వింటాకు రూ.1200 చెల్లించాలని, రూ.లక్ష రుణం ఒకే దఫాలో మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే. రాజయ్య, ఉపాధ్యక్షులు బి. యాదవ రెడ్డి, నీరుడు శ్రీనివాస్, రైతులు మొగులయ్య, మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదవశాత్తు మహిళ మృతి

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలం గుడాటిపల్లి గ్రామ పరిధిలోని సోమాజి తండాలో గోడకూలి మహిళ మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది.. అక్కన్నపేట ఎస్సై తాంద్ర వివేక్ తెలిపిన వివరాల ప్రకారం... మిర్జాపూర్ గ్రామానికి చెందిన బదనాపురం అనూష (30), భర్త తిరుపతి అనే వివాహిత కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. నిర్వాసిత గ్రామమైన సోమాజి తండాలో కూల్చిన ఇండ్లలో పాత సామాన్ ఏరుకోవడం కోసం సోమవారం ఇంట్లో చెప్పి వెళ్ళింది. అర్ధరాత్రి అయినా ఇంటికి రాలేదు. ఫోన్ చేస్తే రింగ్ అవుతున్నా లిఫ్ట్ చేయలేదు. అనుమానం వచ్చిన మృతురాలి భర్త, అత్త మంగళవారం సోమాజి తండా గ్రామానికి చేరుకొని వెతుకుతుండగా కూలిన గోడ కింద మృతి చెంది ఉంది. వెంటనే సమాచారం అందుకున్న అక్కన్నపేట ఎస్సై సంఘటనా స్థలానికి చేరుకొని మృతికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. తన భర్త తిరుపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టారు. మృతురాలికి ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు.

అంబేద్కర్ కలలుగన్న పేదల సంక్షేమం నేటికీ నెరవేరలేదు

- సీపీఐ పోరాట ఫలితమే ప్రాజెక్టుల నిర్మాణం
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

'దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్ల గడుస్తున్నా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్న పేదల సంక్షేమం నేటికీ నెరవేరలేదు. పాలకులు పట్టించుకోకపోవడంతోనే ప్రజల చిరకాల కోరిక కూడు, గూడు కల నెరవేరక నేటికీ నిరాశనే ఎదురవుతోంది' అని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి విమర్శించారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ఆకర్షించడానికి దళిత బంధు, గిరిజన బంధు పేరిట హామీలే తప్ప అమలు చేయడం లేదన్నారు. ప్రతి దళితునికి దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూం, ఇంటి స్థలాలు ఇస్తానన్న కేసీఆర్ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ పోరాట ఫలితంగానే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా వరదకాలువ కోసం గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి దశకు వచ్చిందన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు రూ.వెయ్యి కోట్లు వెచ్చించి ప్రాజెక్టు పని పూర్తి చేయాలన్నారు. మెట్టప్రాంత రైతుల కోసం గండిపెల్లి ప్రాజెక్టుల పూర్తి కోసం నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, సిద్దిపేట, కరీంనగర్, హన్మకొండ జిల్లాల సీపీఐ జిల్లా కార్యదర్శులు మంద పవన్, మర్రి వెంకటస్వామి, కర్రె బిక్షపతి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్, ఆదరి శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వేల్పుల బాలమల్లు, యెడల వనేష్ , కనుకుట్ల శంకర్, అందే స్వామి, నాగెల్లి లక్ష్మారెడ్డి, బత్తుల బాబు, గూడెం లక్ష్మి, మంచాల రమాదేవి, కొమ్ముల భాస్కర్, ముంజ గోపి, ఉట్కూరి రాములు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, అయిలేని మల్లారెడ్డి, జేరిపోతుల జనార్దన్, సంగెం మధు, బుడిద సదశివ తదితరులు పాల్గొన్నారు.

అన్ని మతాల సారాంశం ఒక్కటే



నవతెలంగాణ-రామచంద్రాపురం

అన్ని మతాల సారాంశం ఒక్కటేనని, ప్రతి ఒక్కరూ ప్రేమా, దయ గుణంతో జీవించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి కాలనీలో గల ఫెయిత్ టెంపుల్ చర్చి వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ. క్రైస్తవుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. నియోజకవర్గంలో నూతన చర్చిల నిర్మాణానికి కృషి చేయడంతో పాటు క్రైస్తవుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, నగేష్ యాదవ్, పరమేష్ యాదవ్, పృథ్వీరాజ్, పాస్టర్ ప్రశాంత్, చర్చి ప్రతినిధులు పాల్గొన్నారు.

మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-జహీరాబాద్

ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలతో రైతులకు ఎంతో మేలు జరుగుతన్నదని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మండల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివ కుమార్, ఇప్పెపల్లి పీఏసీఎస్ చైర్మెన్ దాసరి మచ్చేందర్‌లతో కలిసి మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సహకారంతో మార్క్‌ఫెడ్ ద్వారా మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన.. రూ.1962 గిట్టుబాటు ధర కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మినారిటీ కమిషన్ మెంబర్ మొహమ్మద్ తన్వీర్, ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మెంబర్ బంటు రామకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాములు యాదవ్, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు బంగారి సురేష్, జగదీశ్వర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మోహిఉద్దిన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్, వీవోఏ ల ఆకలి పోరాటం

'జాతిపిత గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం నెరవేర్చడానికి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గత మూడేండ్ల నుంచి అలుపెరుగని కృషి చేస్తున్నారు. పల్లెలను పట్టణాలతో పోటీపడేలా శ్రమిస్తున్నారు. అయినప్పటికీ తమ పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నదని.. ప్రొబిషనరీ కాలం పూర్తైనా తమను రెగ్యులరైజ్ చేయట్లేదని జేపీఎస్‌లు వాపోతున్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మె బాట పట్టారు. అలాగే ప్రభుత్వ పథకాల అమలలో తీవ్రంగా శ్రమిస్తున్న తమకు.. శ్రమకు తగ్గ గుర్తింపు లేదని ఐకేపీ వీవోఏలు బాధపడుతున్నారు. ఏండ్ల నుంచి విధులు నిర్వహిస్తున్నా.. ఉద్యోగ భద్రత మాత్రం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని ఎన్నిమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందని.. దీంతో కొన్ని రోజులుగా నిరవధిక సమ్మెకు దిగారు. ప్రభుత్వం దిగివచ్చి తమ సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె ఆపబోయేది లేదని అటు జేపీఎస్‌లు, ఇటు వీవోఏలు తేల్చి చెబుతున్నారు.'

- ప్రొబిషనరీ కాలం పూర్తయినా.. ఉద్యోగ భద్రత కరువు
- గ్రామస్థాయి ఉద్యోగుల సమ్మెతో స్తంభించనున్న పాలన
- ప్రభుత్వం స్పందించే వరకు సమ్మె ఆపేది లేదని స్పష్టీకరణ




నవతెలంగాణ-ఝరాసంగం

జేపీఎస్‌లు తమ సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 12న ఎంపీడీవో కార్యాలయాల్లో లెటర్లు అందించి.. 28వ తేదీ వరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అప్పటికి ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో వారంతా శాంతియుత నిరవధిక సమ్మెకు దిగారు. తాము ప్రజలకు అందిస్తున్న నిరంతరాయ సేవలకు ఏదో ఒకరోజు గుర్తింపు లభించకపోతుందా అనే గంపెడు ఆశలతో విధి నిర్వహణలో విరామం లేకుండా శ్రమించారు. కానీ చివరికి తాము ఉద్యోగంలో చేరే సమయంలో ప్రభుత్వం చేసుకున్న మూడేళ్ల ప్రొహిబిషనరీ కాలాన్ని సైతం ఏడాదికాలం పాటు పొడిగించినా కిక్కురుమనకుండా ఉద్యోగ నియమాన్ని పాటించారు. కానీ చివరకు పొడిగించిన ఏడాదికాలం కూడా గడిచిపోవడంతో ఇక చేసేదేమీ లేక విధులను పక్కనపెట్టి శాంతియుత సమ్మెకు దిగక తప్పలేదు. జిల్లాలో 410 జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఓపిఎస్‌లు 30 మంది ఉన్నారు. ఇక మండలంలో 21 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారు. కాగా మరోవైపు గ్రామస్థాయిలో 40 రకాల పనులను తమతో చేయించుకుంటూ కేవలం నామమాత్రపు జీతాలతోనే సరిపెడుతూ కనీసం తమను ఉద్యోగులుగానైనా గుర్తించడం లేదనే ఆవేదనతో సమ్మెకు వెళ్లక తమకు తప్పలే దని వీవోఏలు పేర్కొంటున్నారు. తాజాగా గ్రామస్థాయిలో ప్రజలతో మమేకమై ఉన్న పంచాయతీ కార్యదర్శులు వీవో ఏలు సమ్మెకు వెళ్లడం ప్రభుత్వానికి కచ్చితంగా ఇబ్బంది కలిగించే అంశమేనని పలువురు చెబుతున్నారు. పంచాయతీ స్థాయిలో పరిపాలనపై ఆర్థికంగా లావాదేవీలపై ఈ రెండు సంఘాలు చేస్తున్న సమ్మె ప్రభుత్వంపై తీవ్రప్రభావం చూపుతాయని ఉద్యోగసంఘాల నాయకులు అభిప్రాయం వ్యక్తపరుస్తున్నారు.

సమ్మెతో స్తంభించిన ఆర్థిక లావాదేవీలు..

మండలంలో 30 మంది వీవోఏలు పని చేస్తున్నారు. వీరంతా నిరంతరం గ్రామస్థాయిలో స్వయం సహాయక సంఘాల నిర్వహణను పర్యవేక్షిస్తారని చెబుతున్నారు. గ్రామస్థాయిలో బ్యాంకు రుణాల రికవరీ, స్త్రీనిధి రుణాల రికవరీ, వీవోఏల లావాదేవీలు, గ్రామసంఘాల రికవరీతో పాటు 40 రకాల పనులకు ప్రభుత్వం తమని నిత్యం ఉపయోగించుకుంటుందని వీవోఏలు చెబుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిత్యం ఎన్నో రకాల పనులను తమతో నిర్వహిస్తున్న ప్రభుత్వం తమ శ్రమకు తగిన వేతనం మాత్రం ఇవ్వడం లేదని వీవోఏలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2017లో రూ.3,000 గౌరవ వేతనం ఇచ్చిన ప్రభుత్వం ఆ తర్వాత 900లు పెంచి ఒదని చెబుతున్నారు. వీవోఏ నుంచి మంచి గ్రేడింగ్ ఉంటే రెండువేల వరకు అదనంగా వేతనాన్ని తీసుకోవచ్చుని లేని పక్షంలో అది కూడా సాధ్యపడదని చెబుతున్నారు. ఇన్నాళ్లుగా తమతో పని చేయించుకుంటున్న ప్రభుత్వం తమ శ్రమకు తగ్గ వేతనాన్ని మాత్రం ఇవ్వడంలో వెనకడుగు వేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వీవోఏల సమ్మెతో ఆర్థిక లావాదేవీల బాధ్యతలను సీసీలు తీసుకోవడంతో వారికి అదనపు భారంగా మారింది. తమకు కనీసం ఉద్యోగ భద్రత, బీమా సౌకర్యంతో పాటు శ్రమకు తగిన వేత నాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. సమస్య పరి ష్కారం అయ్యేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని వెనక్కి తగ్గేదేలేదని చెబుతున్నారు. ఇలా ఓవైపు పంచాయతీ కార్యద ర్శులు, మరోవైపు వీవోఏల సమ్మెతో జిలా, గ్రామస్థాయిలో వ్యవస్థ కుంటుపట్టిపోతుంది. తెలంగాణ ప్రభుత్వం వీలైనంత త్వరగా ఈ రెండు సంఘాల పరిధిలోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి తిరిగి వారిని విధుల్లో చేరేలా చర్య లు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ప్రస్తుతం ఉన్న అధికారులకే అదనపు బాధ్యతలు ఇచ్చినప్పటికీ క్షేత్రస్థాయిలో పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా మారుతోంది.

ప్రసూతి సెలవులు లేక ఇబ్బందులు పడుతున్నాం



ప్రభుత్వ ఉద్యోగులకు ఆరు నెలల ప్రసూతి సెలవులు ఉంటాయి. కానీ మాకు నాలుగు నెలల సెలవులు మాత్రమే ఇస్తున్నారు. మాకు రెగ్యులరైజ్ చేయకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. నాలుగు సంవత్సరాల సర్వీస్ ని పరిగణలోకి తీసుకుని మమ్మల్ని సీనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్లు కల్పించాలి. కారుణ్య మరణాలతో చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలి.

-ఇందిరా, జూనియర్ పంచాయతీ కార్యదర్శి

వీవోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



గత 15 రోజులుగా సమ్మె చేపడుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం. మా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. ప్రధానంగా మేము కోరేది మమ్మల్ని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం 26 వేల రూపాయలు అందించాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని గ్రామస్థాయిలో చేరవేసే విధంగా తాము కృషి చేస్తున్నాం. అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషన్లు కల్పించాలి. వివోఏలకు ప్రసూతి సెలవులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

-పద్మారాణి, వీవోఏల మండల అధ్యక్షురాలు

కుంటుపడుతున్న గ్రామ పాలన...

ఆదివారం రోజు జరిగిన సచివాలయ ప్రారంభోత్సవం కార్యక్రమంలో సీఎం కేసీఆర్ తెలంగాణ ఏర్పడిన నాటి నుండి అన్ని రంగాల్లో తెలంగాణ దూసుకు పోతున్నదని. దానికి ప్రధాన కారణం తమ తొమ్మిదేండ్ల పాలనలో ప్రభుత్వ ఉద్యోగులు అని కొనియాడారు. దేశంలోని 30 పంచాయతీ అవారుల్లో తెలంగాణకు 8 జాతీయ అవార్డులు రావడం ఇది రాష్ట్రంలోని జెపిఎస్‌ల, ఓపిఎస్‌ల కృషివలనే సాధ్యమైందని తెలుస్తోంది. కానీ వారి ప్రొఎషనరి కాలాన్ని మూడేండ్లు ఉన్నప్పటికీ అదనంగా మరొక సంవత్సరాన్ని పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణ యం తీసుకుంది. ప్రస్తుతం నాలుగేండ్లు పూర్తయినప్పటికీ వారిని రెగ్యులరైజ్ చేయకపోవడంతో సమ్మె బాట పట్టారు. దీంతో గ్రామాలలో పరిపాలన అనేది పూర్తిగా కొంటుపడుతోందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

జేపీఎస్ లను రెగ్యులరైజ్ చేయాలి



మేము ఉద్యోగంలో చేరేముందు ప్రభుత్వం మానుంచి ఒక బాండ్ పేపర్ రాసుకోవడం జరిగింది. అంతేకాకుండా మూడు సంవత్సరాల పాటు ప్రొబేషనరీ కాలాన్ని పెడుతూ ఉద్యోగంలో చేర్చుకున్నారు.3 సంవత్సరాల తర్వాత ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని గతంలో చెప్పడం జరిగింది. మీకు జీతాన్ని పెంచుతున్నామని మరో ఒక సంవత్సరం అదనంగా ప్రొహిబిషన్ కాలాన్ని పొడిగిస్తున్నామన్నారు. అయినా కూడా ఉద్యోగాలు చేశాము.4 సంవత్సరాల ప్రొవిషనరీ పీరియడ్ పూర్తి అవుతున్న మాకు ఒక సర్వీస్ బుక్కు గాని, బీమా గాని, పిఎఫ్ గాని ఇలాంటివి లేవు. తప్పని పరిస్థితుల్లో సమ్మెకు దిగాల్సి వచ్చింది.

-నవీద్, జూనియర్ పంచాయతీ కార్యదర్శి

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మండల రెవెన్యూ కార్యాలయంలో మంగళశారం ఏర్పాటు చేసిన సమావేశంలో.. అమీన్‌పూర్ మున్సిపాలిటీతో పాటు అమీన్ పూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 37 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ ద్వారా మంజూరైన రూ.37 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు రూ.2000 పింఛను అందిస్తే.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కేవలం రూ.500 మాత్రమే అందిస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు అర్థహిత విమర్శలు మానుకొని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ ఎంపీపీ దేవానందం, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, తహసిల్దార్ దశరథ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



మానవ సేవే.. మాధవ సేవ

నవతెలంగాణ-జహీరాబాద్

మానవ సేవే.. మాధవసేవ అని.. ప్రభుత్వంతో పాటు వ్యక్తులు కూడా సేవా కార్యక్రమాలు చేపడితే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని టీఎస్ఎంసీ సభ్యులు మహమ్మద్ తన్వీర్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని శాంతినగర్ ఫిర్దోస్ మస్జిద్ పక్కన మంగళవారం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్న డాక్టర్ సలావుద్దీన్, వారి బృందాన్ని శాలువా కప్పి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజంలో డాక్టర్లకు, వైద్య సిబ్బందికి ప్రజలు భగవంతుడితో సమానమైన గౌరవం ఉందన్నారు. ఇటువంటి ఉచిత వైద్య సేవ కార్యక్రమాలు చేయ డం సలావుద్దీన్ గమ్మం హర్షణీ యమన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని.. వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిల ర్లు అబ్దుల్లా జాంగిర్, కాప్షన్ మెంబర్ అక్బర్, అక్రమ్, సాజిద్ అవెజ్, జుబేర్ తదితరులు పాల్గొన్నారు



వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-కంది

కంది మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళశారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా జెడ్పీటీసీ కొండల్ రెడ్డి, ఎంపీపీ సరళ పుల్లారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నరహరి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని.. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఏగ్రేడ్ ధాన్యానికి రూ.2060, బీ కామన్ గ్రేడ్ రూ.2040 మద్దతు ధరను ప్రభుత్వం కల్పిస్తున్నదన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మండల అధికారి చైతన్య,కంది సర్పంచ్ విమల వీరేశం, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బుచ్చిరెడ్డి, శంకర్ గౌడ్,ఖాజా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



'ఉగ్రం' సినిమా విజయవంతం కోసం ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-జహీరాబాద్

ఈనెల 5న విడుదల కానున్న ఉగ్రం సినిమా విజయవంతం కావాలని సినిమా రైటర్ టి వెంకట్ తన బాల్య మిత్రులు బాలాగౌడ్, పరమేశ్వర్ రెడ్డి, మాధవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నామ రవి కిరణ్, రమేష్‌లతో కలిసి ఝరాసంఘంలోని కేతకి సంగమేశ్వర దేవస్థానంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెంకట్ మాట్లాడుతూ.. జహీరాబాద్ ప్రాంతానికి చెందిన తాను తన విద్య జహీరాబాద్ లోని పూర్తిచేసుకుని.. తదుపరి సినిమాలపై మక్కువతో హైదరాబాద్ వెళ్లానన్నారు. అక్కడ సినీ రంగంలో వివిధ ప్రొడ్యూసర్స్ వద్ద నటుల వద్ద వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించి తన నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఈరోజు రైటర్గా మారినానన్నారు. తాను ఇదివరకు పరుచూరి బ్రదర్స్ వద్ద అసిస్టెంట్ రైటర్‌గా.. గబ్బర్ సింగ్, రామయ్య వస్తావయ్య, గోవిందుడు అందరివాడు లాంటి సినిమాలకు పనిచేశానని చెప్పారు. కాగా ఉగ్రం సినిమా చూసిన ప్రతి ఒక్కరికి మనోధైర్యాన్ని, జ్ఞానాన్ని, ఆలోచన పెంపొందించే విధంగా ఉందన్నారు. సినిమాలో హీరో అల్లరి నరేష్, హీరోయిన్ విజయలతోపాటు ప్రముఖ ఆర్టిస్టులు ఉన్నారన్నారు. కనుక ఈ సినిమా 100 రోజులు కచ్చితంగా ఆడుతుందని.. ప్రేక్షకులు దీవిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాధవరెడ్డి, బాలగౌడ్ , నామ రవి కిరణ్, పరమేశ్వర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామారవి కిరణ్ తో పాటు టి వెంకట్ బాల్యమిత్రులు వెంకట్‌ను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

రేపు సంగారెడ్డిలో 4న జాబ్ మేళా

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా ఉపాధిశాఖ ఆధ్వర్యంలో రేపు(గురువారం) జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు జిల్లా ఉపాధి అధికారి వందన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ విజయ బయో ఫర్టిలైజర్స్ (ఇండియా) ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలో (80)ఉద్యోగాల భర్తీకి మే,4న ఉదయం 11 గంటల నుండి 2 గంటల వరకు సంగారెడ్డి బైపాస్ రోడ్డులో గల పాత వెలుగు ఆఫీస్ లోని జిల్లా ఉపాధి కార్యాలయ ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థుల వయస్సు 18 నుండి 35 ఏండ్లలోపు ఉండాలని, ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ విద్యార్హతలు గల అభ్యర్థులు అర్హులన్నారు. రూ.14,000 నుండి రూ.35,000 వరకు వేతనం ఉంటుందన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు నిర్ణీత సమయంలోగా తమ విద్యార్హతల ధ్రువపత్రాలు, ఎస్ఎస్‌సి మెమో, ఆధార్‌కార్డ్, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులతో నేరుగా జాబ్ మేళాకు హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 08455-271010 లో సంప్రదించవచ్చని తెలిపారు.

కమ్యూనిటీ సీసీ కెమెరాలతో మరింత భద్రత



నవతెలంగాణ-అమీన్‌పూర్

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటవుతున్న నూతన కాలనీల్లో భద్రతను పెంచడంలో కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఎంతగానో ఉపకరిస్తాయని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు మాధవపురి హిల్స్ కాలనీ ఆర్టీసీ కాలనీ జనప్రియ నగర్ కాలనీలలో రూ.15 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన 100 కమ్యూనిటీ సీసీ కెమెరాలను సోమవారం రాత్రి ఎమ్మెల్యే జీఎంఆర్ స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నేరాల నియంత్రణతో పాటు నేరగాళ్లను గుర్తించటంలో సీసీ కెమెరాలు పోలీసు శాఖకు కీలక ంగా ఉపయోగపడుతున్నాయన్నారు. ప్రతీ కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవటం ద్వారా నిరంతర నిఘాకు ఆస్కారం ఉంటుందన్నారు. ప్రధాన కేసుల చేదన లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన కమాం డ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ప్రతి సీసీ కెమెరాను అనుస ంధానం చేసి భద్రతా పరమైన సమస్యలు తలెత్తినప్పుడు క్షణాల్లో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునేలా నూతన విధానాన్ని అమలులోకి తీసుకొని వచ్చిందని తెలిపారు. శర వేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో ప్రతి గ్రామం, పట్టణం, డివిజన్లలో కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. 100 సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన కాలనీ సంక్షేమ సంఘం ప్రతి నిధులు, దాతలు, స్థానిక కౌన్సిలర్ మహాదేవరెడ్డి లను ఎమ్మె ల్యే జీఎంఆర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అమీన ్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, పటాన చెరు డీఎస్పీ భీమ్ రెడ్డి, సిఐ శ్రీనివాసులు రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాలనీ సంక్షేమ ప్రతినిధులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి



నవతెలంగాణ-పటాన్‌చెరు

నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్దేశించిన లక్ష్యంలోగా పూర్తి చేయాలని, ఈ మేరకు అన్ని శాఖల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, రెవెన్యూ, మండల పరిషత్, నీటిపారుదల, తదితర శాఖల అధికారులతో ఎమ్మెల్యే జరిపిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో ఇప్పటికే కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. చివరి దశలో ఉన్న అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సిఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, నిధుల కొరత సాకుతో పనులు చేపట్టడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులతో సమావేశమై అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించాలన్నారు. త్వరలోనే పూర్తయిన అభివృద్ధి పనులను ప్రారం భించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు



నవతెలంగాణ-జోగిపేట

ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించొద్దని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సూచించారు. మంగళవారం అందోల్ మండలం అన్నాసాగర్‌లో ఐకెపి వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వర్షాలు కురుస్తున్నందున రైతుల ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం కంసాన్పల్లి, రోళ్లపహాడ్, మాసంపల్లి, సాయిబాని పెట్ గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీపీ బాలయ్య, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు అశోక్, మాజీ మార్కెట్ చైర్మన్ నారాయణ, ఏపిఎం మాణిక్యం, సీసీలు మమత, శివశంకర్, మానెమ్మ లు పాల్గొన్నారు.

గ్రామీణ స్థాయి క్రీడాకారులకు సంపూర్ణ సహకారం అందిస్తా

- గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మఠం బిక్షపతి



నవతెలంగాణ-జోగిపేట

గ్రామీణ స్థాయి క్రీడాకారులకు తమ సంపూర్ణ సహకారం అందిస్తామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మఠం బిక్షపతి అన్నారు. మంగళవారం జోగిపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రదానం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. క్రీడాకారులు ఓటమి నుంచి గుణపాఠాలు నేర్చుకుని గెలుపు దిశగా అడుగులు వేయాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు ముఖ్యమే అన్నారు. సీఎం కేసీఆర్ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నాన్నారు. ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు నిర్మించి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. ఆందోల్ నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించడంతోపాటు, గ్రామీణ క్రీడాకారుల ఉన్నతికి సంపూర్ణ సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు.అనంతరం ఉమ్మడి మెదక్ జిల్లా కబడ్డీ టోర్నమెంట్ లో గెలుపొందిన వారికి ప్రైజ్ మనీ తో పాటు బహుమతులను ప్రదానం చేశారు. మొదటి విజేత కొండాపూర్ జట్టుకు రూ.40000, రెండో బహుమతి నామాపూర్ జట్టుకు రూ. 20000, తృతీయ బహుమతి జై హనుమాన్ యూత్ జోగిపేట జట్టుకు రూ. 10000, నాలుగవ బహుమతి కోడిపాక జట్టుకు రూ.10000 రూపాయలు ప్రైజ్ మనీ ఆయన చేతుల మీదుగా అందజేశారు.ఫైనల్ మ్యాచ్ లో గెలుపొందిన మొదట గా నిలిచిన జట్టు ను అభినందిస్తూ రూ. 10 వేలు స్వంతగా అందించారు. ఆల్‌రౌండర్ ఎంపికైన యాదుల్, రైడర్ గా ఎంపికైన ఆసిఫ్, డిఫెండెర్‌గా ఎంపికైన రాకేష్ లకు మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోర్టు ఏజీపీ హరి నారాయణ వర్మ, మాజీ ఎంపీపీ రామ గౌడ్, లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్‌రాంబాబు, జోగిపేట మాజీ వాసవి క్లబ్ అధ్యక్షులు రంగా కిషన్, కోఆప్షన్ సభ్యులు ఎండీ. ఫైజల్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, కోచ్‌లు వరప్రసాద్, మహేష్, పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత









నవతెలంగాణ-ఝరాసంగం

మండలంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గత 5 రోజులుగా నిరవధిక సమ్మెను కొనసా గిస్తున్నారు. అయితే సమ్మెలో భాగంగా మంగళ వారం ఎం పీడీవో కార్యాలయం నుంచి మానవహారంతో అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్‌కు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు పంచాయతీ కార్యదర్శి చిట్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కాగా వీరి సమ్మెకు సీనియర్ పంచాయతీ కార్యదర్శులు మద్దతు తెలిపారు.

నారాయణఖేడ్ : ఎంపీడీవో కార్యాలయం ఎదుట జేపీఎస్‌లు చేస్తున్న శాంతియుత సమ్మెకు సీఐటీయూ జిల్లా నాయకులు చిరంజీవి మద్దతు తెలిపి మాట్లాడారు. వెంటనే వారిని రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఇచ్చినట్టు సీనియర్ అసిస్టెంట్ స్కేల్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కార్యదర్శి నర్సాపూర్ శంకర్‌చ పంచాయతీ కార్యదర్శులు అధ్యక్షులు శ్రీనివాస్, సాయిలు తానాజీ, విజయలక్ష్మి, అన్నపూర్ణ పాల్గొన్నారు.

కంది : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కండ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. అనంతరం సీనియర్ సెక్రెటరీ చెట్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండలములోని కార్యదర్శులు రవికుమార్, శ్రీనివాస్, వందన, లక్ష్మారెడ్డి, స్వాతి, శ్రీధర్ పాల్గొన్నారు.

జోగిపేట : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. అందోల్ డివిజన్ పరిధిలోని జూనియర్ పంచా యతీ కార్యదర్శులు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి, భారీ మానవహారం, ర్యాలీ నిర్వహించారు.

కాంగ్రెస్ నాయకుల మద్దతు...

అక్సనిపల్లి పిఏసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, అందోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివరాజ్, డాకుర్ మాజీ ఎంపిటిసి రమేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేశం, ప్రవీణ్, మాజీ సర్పంచ్ అశోక్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగభూషణం, ప్రవీణ్, హనుమంతు, మల్లేశం సంఘీభావ మద్దతు ప్రకటించారు.పంచాయతీ కార్యదర్శులు వినీత్, కృష్ణ, సాయి, నరసింహ గౌడ్, మనోజ్, మీన, శ్రీహర్ష భాగ్యలక్ష్మి, పుష్పలత, పవన్, అశోక్, రాము, నాగరాజు, నర్సింలు, ప్రదీప్, లింగాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

30 లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు



పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి : మాసాయిపేట మండల కేంద్రంలో సొసైటీ సంఘం నిధులు 30 లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్ ప్రహరీ గోడ గేటు ఏర్పాటు చేయనున్నట్లు పిఏసిఎస్ చైర్మన్ అనంత రెడ్డి అన్నారు. మంగళవారం మాసాయిపేట మండల కేంద్రంలో సొసైటీ కార్యాలయం పక్కన 30 లక్షలతో ఏర్పాటు చేయనున్న షాపింగ్ కాంప్లెక్స్‌ను నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి స్థానిక సర్పంచి మధుసూదన్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ నర్సింలుతో కలిసి భూమి పూజ చేశారు నిధులు మంజూరు కాగానే త్వరలోనే పనులు ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందన్నారు ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ అనంత రెడ్డి మాట్లాడారు రైతులను అన్ని రకాల సొసైటీ ఆధ్వర్యంలో ఆదుకోవడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కల్లాల ఏర్పాటు చేయడం కూడా జరిగిందన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు అధికారులు అనధికారులు పాల్గొన్నారు

పట్టాలు ఉన్నవారికి గృహలక్ష్మి మంజూరు చేయాలి



ఎమ్మెల్యే కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన నాయకులు

నవ తెలంగాణ-మెదక్ టౌన్ : మెదక్ పట్టణంలోని 248/1లో పట్టాలు ఉన్నవారికి గృహ లక్ష్మి పతకం మంజూరు చేసి నివాసం ఉంటున్న వారికి జీ వో నం 58 ప్రకారం పట్టాలు ఇవ్వాలని మీకోసం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె. మల్లేశం, గుడిసెల పోరాట కమిటీ కన్వీనర్ లచ్చగౌడ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా కేంద్రంలోని భగతసింగ్ కాలనిలో సర్వే. నం.248/1 లో గల భూమిలో 1992సం.లో హమాలీ కార్మికులకు అసైన్మెంట్ కమిటీ ద్వారా 5 ఎకరాల భూమిని హమాలీ కార్మికులకు ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. అందులో భాగంగానే 2 ఎకరాల భూమిలో 60 మందికి 2006లో నాటి ప్రభుత్వం పట్టాలు పంపిణి చేసిందన్నారు. పట్టాలు ఉన్న వారికి గృహలక్ష్మి పతకం కింద 3 లక్షలు ఇంటి నిర్మాణం కోసం మంజూరు చేయాలని, గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న వారికి 58 జీ వో ప్రకారం పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో శేరిఫ్, ఐధ్వ నాయకురాలు గీత, మల్లేశం, మోహిన్, సక్కుబాయ్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఇఫ్కో నానో బాటిల్ డీఏపీ

ఇఫ్కో మేనేజర్ చంద్రబాబు నాయుడు

నవతెలంగాణ-పాపన్నపేట



మొదటి సారిగా ఇఫ్కో ద్వారా నానో డీఏపి పంపిణీ చేయనున్నట్లు మెదక్ జిల్లా ఇఫ్కో మేనేజర్ చంద్రబాబు నాయుడు తెలిపారు. మంగళవారం పాపన్నపేటలో ఆయన విలేకరు లతో మాట్లాడుతూ ద్రవరూప డీఏపితో బహుళ ప్రయోజనాలు ఉన్నాయన్నారు. దేశంలో ఈ సంవత్సరం 25 లక్షల టన్నుకు సమానమైన 5 కోట్ల నానో డీఏపి ద్రవరూప బాటిళ్ళను అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. ఇది సాంప్రదాయ ఏరువు కంటే చౌకగా ఉంటుందన్నారు. డీఏపి బ్యాగు రూ.1350 ఉంటే, లిక్విడ్ ధర కేవలం రూ.600 మాత్రమేనన్నారు. మొక్కల ఉత్పాదకతను పెంచడానికి లిక్విడ్ డీఏపి సమర్థవంతమైన పరిష్కారమన్నారు. జీవశాస్త్ర పరంగా సురక్షితమే కాక నేల, నీరు, వాయు కాలుష్యాలు తగ్గిస్తుందని తెలిపారు. రవాణ, వేర్ హౌసింగ్ ధర గణనీయంగా తగ్గుతుందని చెప్పారు. సాంప్రదాయ డీఏపి దిగుమతులపై ఆధార పడటం తగ్గుతుందన్నారు. రైతులు ఆలోచించి లిక్విడ్ డీఏపి వాడాలని కోరారు.

నిజాంపేటలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో మంగళవారం నిజాంపేట ప్రాథమిక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ బాపురెడ్డి, ప్రారంభించారు. మండల వ్యవసాయ అధికారి సతీష్ మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే అమ్మాలని కోరారు. అకాల వర్షాలకు రైతులు అధైర్య పడవద్దని. కొనుగోలు కేంద్రాలకు వడ్లను తీసుకొచ్చేటప్పుడు నాణ్యత ప్రమాణం పాటించాలన్నారు. ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ శోభారాణి, సొసైటీ డైరెక్టర్లు బజారు శ్రీనివాస్, స్వామి గౌడ్, రాజ్యం, ఎర్ర ఎల్లయ్య, దుర్గయ్య,సుధాకర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,రైతు కోఆర్డినేటర్ చంద్రయ్య, ఆపరేటర్ మైపాల్, అటెండర్ రమేష్, రామాయంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ వై వెంకటేశం బిఆర్ఎస్ నాయకులు లక్ష్మీ నర్సింలు, నాయిని మహేష్,రైతులు బాగులు గౌడ్, దేవుని రాజు, ఇస్తారి, తదితరులు పాల్గొన్నారు.

రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-వెల్దుర్తి



గత పాలకుల హయంలో రైతులు ఆగమాగమై, అగమ్య గోచ రంగా ఉండి వలసలు వెళ్లేవారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రైతులకు మహర్దశ ఏర్పడిందని, రైతులు పండించిన ప్రతి గింజలు ప్రభుత్వమే కొను గోలు చేస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండలాల్లో సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీల సమక్షంలో కొనుగోలు కేంద్రాలను మంగళవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు అకాల వర్షాల వలన పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారన్నారు. త్వరలోనే మండల వ్యవసాయ అధికారులతో ఎంత మేర నష్టం జరిగిందో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఏ రైతు కూడా అధైర్య పడకుండా గుండె నిబ్బరం చేసుకొని ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ అనంతరెడ్డి ఆయా గ్రాములు సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు అధికారులు అనధికారులు ఉన్నారు

కంటివెలుగు శిబిరం ప్రారంభం

ముఖ్య అతిథులుగా హాజరైన ఏమ్మెల్యే, మహిళా కమిషన్ చైర్ పర్సన్

నవతెలంగాణ-నర్సాపూర్



శివ్వంపేట మండలంలోని గూడూరు గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరాన్ని మంగళవారం సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ కంటి సమస్యలను ఎదుర్కొనే ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఖర్చులతో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలను కూడ కంటివెలుగు శిబిరంలో అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతినిత్యం వ్యవసాయ పనులలో నిమగ్నమై కంటి సమస్యలను పట్టించుకోనివారికి కంటివెలుగు కార్యక్రమం ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు చేయాలని సీఎం కెసిఆర్ ప్రభుత్వం కంటివెలుగు శిబిరాలను గ్రామాలలో వైద్య బృందంచే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సదావకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ వాణి రాంమోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, ప్రధానకార్యదర్శి తాటికొండ రాజశేఖర్ గౌడ్, బీఆర్ఎస్ కేవీ జిల్లా ప్రధానకార్యదర్శి సిలువేరి వీరేశం, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి


సర్పంచ్ ఇశ్రాత్ ఫాతిమా అబూబాయ్

నవ తెలంగాణ-నర్సాపూర్



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నారాయణపూర్ సర్పంచ్ ఇశ్రాత్ ఫాతిమా అబూ బాయ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో సర్పంచ్ మహమ్మద్ ఫాతిమా అబు భాయ్ ఆధ్వర్యంలో, గ్రామపంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కంటి సమస్యల నివారణ కోసం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో కంటివెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కంటి వెలుగు కార్యక్రమంలో అవసరమైన వారికి కంటి ఆపరేషన్లను కూడా ఉచితంగా చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

వర్షానికి నేల రాలిన వడ్లు



నవతెలంగాణ-నిజాంపేట : రాత్రి కురిసిన వడగండ్ల వానకు నిజాంపేట మండల కేంద్రంలోని అనేకమంది రైతులకు చెందిన వరి పంటల వడ్లు నేలరాలినవి. ఆరుగాలం కష్టపడి పండించిన రైతులకు చివరకు కన్నీరే మిగిలిందంటూ మండలంలోని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిజాంపేట మండలం వ్యవసాయ అధికారి మంగళవారం పలువురి రైతుల పంటచేనులను పరిశీలించారు. వారు మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి జిల్లా అధికారులకు నివేదికలు అందజేస్తామన్నారు ఈ కార్యక్రమంలో గేరిగంటి ఎల్లయ్య బాబు తదితరులు పాల్గొన్నారు

ఓపెన్ స్కూల్ తెలుగు పేపర్ రద్దు

నవతెలంగాణ-మెదక్ రూరల్ : ఓపెన్ స్కూల్స్ ఇంటర్మీడియట్ తెలుగు మీడియం ఎకనామిక్స్ పేపర్ కోడ్ 318 అనివార్య కారణాల వల్ల రద్దు చేయబడిందని, తిరిగి ఈ నెల 13న ఉదయం పరీక్షా కేంద్రాలలో నిర్వహింపబడుతుందని జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్ తెలిపారు. ఈ మేరకు తెలంగాణ సార్వత్రిక పాఠశాల విద్యా సంచాలకులు తెలిపారని, ఇట్టి విషయాన్ని అభ్యాసకులు గమనించి 13న నిర్వహించే పరీక్షకు హాజరు కావలసినదిగా సూచించారు.

కార్మికులను మభ్యపెట్టడమే



- వెయ్యి రూపాయలు పెంచడం సరికాదు
- గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ఇప్పటికే ఐదు నెలల నుంచి వేతనాలు రాక ఇబ్బందులు పడుతుంటే వెయ్యి రూపాయలు పెంచుతున్నట్టు ప్రకటించడం కేవలం కార్మికులను మభ్య పెట్టడమేనని సీఐటీయూ గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ పేర్కొన్నారు. మంగళవారం మనోహరాబాద్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు నెలలుగా కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వకుండా మేడే సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు వెయ్యి రూపాయలను పెంచుతున్నట్టు ప్రకటించడం కేవలం కార్మికులను మభ్య పెట్టడమేనన్నారు. కార్మికుల కష్టానికి తగిన వేతనం ఇవ్వడంలేదని ఆయన ఆరోపించారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కారోబార్ బిల్ కలెక్టర్‌లకు స్పెషల్ స్టేటస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విధులు నిర్వహిస్తూ ప్రమాదంలో మృతి చెందిన కార్మికులకు ఐదు లక్షల భీమా కల్పించాలని, పని చేసే ప్రతి కార్మికుడికి రూ.8500 ల వేతనం చెల్లించాలని, మల్టీపర్పస్ జీవోను సవరించి కేటగిరీల వారిగానే పనులు చేయించాలనే డిమాండ్లతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలతో కలిసి జేఏసిగా ఏర్పడి ఆందోళనలకు సిద్ధమవుతున్న తరుణంలో కార్మికుల సమ్మెను పక్కదోవ పట్టించేందుకు కుట్రలో బాగంగానే కార్మికులకు వెయ్యి రూపాయలు పెంచుతున్నట్టు ప్రకటించినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామి, అంజయ్య, బాలమణి, రమేష్, శోభ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఉసురు ప్రభుత్వానికి తగులుతుంది

రైతుల కష్టాలను పట్టించుకోని ప్రభుత్వం
రైతులకు నష్టపరిహారం అందివ్వాలి
కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి

నవతెలంగాణ-హవేలీ ఘనాపూర్

తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాల్సిందేనని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులను పట్టించుకోని ఈ ప్రభుత్వానికి రైతుల ఉసురు తాగులుతాదని ఆయన అన్నారు. మంగళవారం హవేలీ ఘనపూర్ మండల పరిధిలో కుచన్ పల్లి, ఫరిద్ పూర్, జక్కన్నపేట, బూర్గుపల్లి,గాజిరెడ్డి పల్లి గ్రామలల్లో, అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను తిరుపతిరెడ్డి కాంగ్రెస్ శ్రేణులతో వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి పెట్టుబడి ఆధారంగా నష్టపరిహారం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి ఎకరాకు 10,000 చొప్పున నష్టపరిహారం కల్పించాలని డిమాండ్ చేశారు.గత నాలుగు ఐదేళ్ళ గా రైతులు అకాల వర్షాలతో నష్టపోతే నష్టపరిహారం ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించడం వల్ల కూడా రైతులు నష్టపోయారన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలు ముందే ప్రారంభించి ఉంటే రైతులు కొంతమేరకు నష్టం నుంచి తప్పించుకునే వారన్నారు. మెదక్ జిల్లాలో సుమారు 15వేల ఎకరాల పై వరి ధాన్యం వేశారని అందులో 50% అకాల వర్షాలకు దెబ్బతిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. నష్టపోయిన రైతులను క్షేత్రస్థాయిలో గుర్తించి వారిని ఆదుకొని వెంటనే నష్టపరిహారం వచ్చేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుచన్ పల్లి



గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదములో రెండు ఇండ్లు దగ్ధమవ్వగా వారి కుటుంబాలను పరామర్శించి రూ.15 వేల ఆర్థిక సహాయం అందిచారు. ఈ కార్యక్రమంలో పీసీసీ నాయకులు మామిళ్ల ఆంజనేయులు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పల్లె రాంచాందర్ గౌడ్, మండల అధ్యక్షులు శ్రీనివాస్, ఆంజనేయులు గౌడ్, పద్మ రావు, ప్రభాకర్,రమేష్, వెంకట రాములు, సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, సిద్ధగిరి, మహేందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, రమేష్ గౌడ్, సుభాష్, సంజీవులు, ఇస్మాయిల్, ప్రభాకర్, అదిల్, మన్సూర్, శేఖర్, సంతోష్, మల్లేష్, జగదీష్, ఇతరులు పాల్గొన్నారు.

బహిరంగ లేఖ రాసిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ -పాపన్నపేట



వరి కొనుగోలు కేంద్రదాలకు కేటాయించిన ఒక్క రైస్ మిల్‌కు మాత్రమే వరి ధాన్యాన్ని పంపించాలని అధికారులు పెట్టిన నిబంధన సరికాదని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి అన్నారు. ఈ విషయంపై మంగళవారం సివిల్ సప్లయి కమిషనర్ అనిల్ కుమార్‌కు బహిరంగ లేఖ రాశారు. ఒకే రైస్ మిల్‌కు పంపాలని నిబంధనల వల్ల లారీల నుంచి ధాన్యం ఖాళీ కాక రెండు మూడు రోజులు పడుతుందన్నారు. దీనితో లారీల కొరత ఏర్పడడం వల్ల ధాన్యం తరలించడం ఇబ్బందిగా మారిందన్నారు. కేంద్రాల వద్ద తూకం వేసిన వరి ధాన్యం రైస్ మిల్లు వద్ద తూకం వేసిన ధాన్యం వ్యత్యాసం రావడం వల్ల రైతులు నష్టపోతున్నారన్నారు. మిల్లుల వద్ద ఉన్న వే బ్రిడ్జ్ (ధరకాంట)లను తనిఖీలు నిర్వహించి వాటిని సరిచేయాలని వారు కోరారు.

సేవాలాల్ ఐదవ వార్షికోత్సవంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని జడ్చె రువు గ్రామపంచాయతీ తండాలో మంగళవారం జగదాంబ సేవాలాల్ మహారాజ్ ఐదవ వార్షికోత్సవంలో భాగంగా గిరిజన సోదరులు భోగి బండార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయనను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో కొలిచే జగదాంబ సేవాలాల్ మహారాజ్ వార్షికోత్సవంలో మహిళా సోదరీమణులు యువకులు వారి బంధువులు పాల్గొని ఒక పండుగ వాతావరణం నెలకొందన్నారు. గిరిజన సోదరులు కాంగ్రెస్ పార్టీకి ఎంతో ఆదర అభిమానం చూపించేవారని. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉండిసేవలాల్ జగదంబ మహారాజ్ ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గిరిజన సోదరుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సోదరులు మంగ్యా నాయక్, బాల్య, సేనాపతి, లౌక్య,రాజు, తుక్య, రావుజ్య నాయక్, కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షుడు లింగం గౌడ్, శ్యామ్ రెడ్డి,చింతల యాదగిరి, మహేందర్ రెడ్డి, రామచంద్ర గౌడ్, నారా గౌడ్, మామిళ్ల ఆంజనేయులు, ప్రభాకర్ రెడ్డి శ్రీనివాస్,ప్రేమ్ కుమార్, అజయ్, రమేష్ గౌడ్,బైరం కుమార్, అంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సఖి కేంద్రం ద్వారా కౌన్సిలింగ్

నవతెలంగాణ-మెదక్ రూరల్

ఆపదలో ఉన్న వారిని రక్షించి తీసుకువచ్చిన బాధితులకు సఖి కేంద్రం ద్వారా కౌన్సిలింగ్ అందించడంతో పోలీసు, న్యాయ సహాయం అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలో స్వాడ్ ఎన్.జి.ఓ. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖి కేంద్రాన్ని జిల్లా మహిళా, శిశు సంక్షేమాధికారి బ్రహ్మాజీతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్వహిస్తున్న పలు రికార్డులను పరిశీలించి పక్కాగా నిర్వహిస్తుండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రక్షించి కేంద్రానికి తీసుకువచ్చిన బాధితులకు వెంటనే కాస్మోటిక్స్, బట్టలు తదితర కిట్లను అందించడంతో పాటు వైద్య సహాయం అందించాలని సూచించారు. కేంద్రం ద్వారా గృహ హింస, వరకట్న వేధింపులు, పనిచేసే చోట వేధింపులు, లైంగిక హింస, ఆడపిల్లల అమ్మకం, రవాణా నివారణ వంటి ఐదు రకాల సేవలు 24 గంటలు అందించే విధంగా అమలుకు పటిష్ట చర్యలు తీసుకుంటూ బాధితులకు సహాయం అందిస్తున్నామన్నారు. ముఖ్యంగా రక్షించిన బాధితులకు కేంద్రంలో తాత్కాలిక వసతి కల్పిస్తూ అవసరమైన పోలీసు, ఉచిత న్యాయ సహాయం అందించడంతో పాటు సామాజిక కౌన్సిలర్ల ద్వారా మానసికంగా ధైర్యంగా ఉండేలా కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు సఖి కేంద్రానికి వచ్చిన 833 కేసులలో 734 కేసులను పరిష్కరించామని, మరో 99 కేసులు పురోగతిలో ఉన్నాయని, వాటిపై సత్వర న్యాయం జరిగేలా చూడాల్సిందిగా కేంద్రం నిర్వాహకులకు సూచించారు. కేంద్రానికి వచ్చిన లీగల్ కేసులు త్వరిగతిన పరిష్కరించాలన్నారు. సమాజంలో



బాలికలు, స్త్రీలపై జరిగే హింసను ఆపుదామని, వారికి అండగా ఉందామన్నారు. మహిళలు కూడా ఆపద సమయంలో 181 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేసి రక్షణ, సలహా పొందాలని కలెక్టర్ సూచించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న సఖి కేంద్రం భవన నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వాడ్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి శివకుమారి, పంచాయత్ రాజ్ ఈ ఈ సత్యనారాయణ రెడ్డి, డిప్యూటీ ఈ ఈ పాండురంగ రావు తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

నవతెలంగాణ-నర్సాపూర్



వడగండ్ల వానకు తీవ్రంగా నష్టపోయిన రైతులందరిని ప్రభుత్వం పరంగా తప్పకుండ ఆదుకుంటామని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. మండలంలోని అల్లీపూర్, కొత్తపేట, లింగోజీగూడ, పిల్లుట్ల, రత్నాపూర్, భీమ్లా తండా, తాళ్లపల్లి తండా గ్రామాలలో ఇటీవలే కురిసిన వనగండ్ల వానకు నష్టపోయిన వరి పంట, మామిడి పంటపొలాలను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ యాసంగి పంటలు సాగుచేసుకున్న వంటలు చేతికొచ్చే సమయంలోనే అకాల వర్షాల రూపంలో పంటలను తీవ్రంగా దెబ్బతిశాయని ఆయన అన్నారు. పంటలు నష్టపోయిన రైతులెవరు కూడ అదైర్యపడొద్దని, ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించేలా తప్పకుండ కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పంట నష్టం వివరాలతో రైతుల వారిగా నివేదికలను సిద్ధం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ చారి, ఏడీఏ సురేఖ, గిర్దవర్ కిషన్, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, కోశాధికారి బండారి గంగాధర్, సర్పంచులు పిట్ల సుగుణ శ్రీనివాస్, మేగవత్ రవి, పెద్దపులి రవి, బొగ్గుల సాలమ్మ, ఎంపీటీసీ వాణి రామ్మోహన్ రెడ్డి,బొగ్గుల యాదగిరి, ఏఈఓ మౌనిక, నాయిని దామోదర్ రెడ్డి,హంసాన్ పల్లి రాఘవరెడ్డి, చింత స్వామి, బబ్బురి వెంకటేష్, బుర్ర ఆంజనేయులు గౌడ్,పిల్లి శివకుమార్,విద్యాకమిటి చైర్మన్ పిల్లి మధు, ఈశ్వర్ నాయక్, కేశ్య నాయక్,తదితరులు పాల్గొన్నారు.

అసమానతలను రూపుమాపిన అంబేద్కర్

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డి
చెన్నాపూర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-నర్సాపూర్

దేశంలో జరుగుతున్న అసమానతలు రూపుమాపి, సమానత్వం, సౌబాత్రుత్వం కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప ఆర్థికవేత్త, మహనీయులు బాబాసాహెబ్ డాక్టర్ భీంరావు అంబేద్కర్ కొందరివాడు కాదని అంబేద్కర్ అందరివాడని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. దాతల సహకారంతో శివ్వంపేట మండలంలోని చెన్నాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ తన చిన్నతనంలో ఎదుర్కొన్న అంటరానితనాన్ని రూపుమాపాలనే ఆలోచనలతో ఎంతో కష్టపడి విదేశాలలో ఉన్నత చదువులు చదివి, భారతదేశంలో అన్ని వర్ణాల వారికి సమన్యాయం అందాలనే ఉద్దేశ్యంతోనే రాజ్యాంగాన్ని రచించి అందులో అన్ని రకాల ఆర్టికల్స్, సెక్షన్లను పొందుపరిచి నేటితరానికి కూడ హక్కులు, విధులు కల్పించిన గొప్ప మహనీయుడు బాబాసాహెబ్ డాక్టర్ భీంరావు అంబేద్కర్ అని కొనియాడారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను రచించిన రాజ్యాంగం ద్వారా మహిళలకు ఓటు హక్కు కల్పించి, చట్టసభలలో మహిళలకు ప్రాతినిధ్యం వహించేలా కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త డాక్టర్ అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోల్ల భారతి బిక్షపతి,ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి,



వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్,కోశాధికారి గంగాధర్,బీఆర్ఎస్కేవి జిల్లా ప్రధానకార్యదర్శి సిలువేరి వీరేశం, ఎంపీటీసీలు సులోచన ధర్మారెడ్డి,నువ్వుల దశరథ, ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మన్నె నర్సిములు,యుద్ధంరెడ్డి, సింగిరెడ్డి అంజిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మండల పారిశుధ్య కమిటీ అధ్యక్షులు బోల్ల ఆంజనేయులు, అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులు అధైర్య పడవద్దు అండగా ఉంటాం

ప్రతి వరి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతా రెడ్డి

నవ తెలంగాణ-నర్సాపూర్

గత ఐదు రోజులుగా కురిసిన అకాల వర్షాలు, వడగండ్లు వానలకు పంటలు దెబ్బతిన్న రైతులు అధైర్యపడవద్దని, అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉందని, పంట నష్టపరిహారం చెల్లిస్తామని, ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌లు సునీతా రెడ్డి లు అన్నారు. మంగళవారం నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట, నారాయణపూర్, లింగాపూర్ బ్రాహ్మణ పల్లి గ్రామాల్లో అకాల వడగండ్ల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, ఆరుగాలం కష్టించి పండించిన పంటలు ,అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు ,అధైర్య పడకుండా ఉండాలన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని ,ప్రతి వరి గింజను కూడా కొనుగోలు చేస్తుందన్నారు. అంతేగాక పంట నష్ట పరిహారం కూడా చెల్లిస్తుందని అన్నారు. ఈ



కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ అలీ, తహసిల్దార్ ఆంజనేయులు,వ్యవసాయ శాఖ ఎడి సురేఖ,బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు శేఖర్, నాయకులు వెంకట్ రామ్ రెడ్డి , పైడి శ్రీధర్ గుప్తా ,ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

ప్రకృతి వికటించి ఆరుగాలం పండించిన పంట నేలపాలు అయిన ప్రతి రైతును ప్రభుత్వం చేయూతనిచ్చి ఆదుకుంటుందని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి అన్నారు . సోమవారం సాయంత్రం వడగండ్ల వానతో ఆరుగాలం పండించిన పంట నేల పాలు కావడంతో రైతులు కంటతడి పెట్టారు. ఈ



విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి పంట నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. ప్రకృతి వికటించి నేల రాలిపోయిన వరి గింజల గురించి దిగులు చెందకుండా ధైర్యంగా ఉండండి అని రైతులకు మనోధైర్యాన్ని అందించారు. ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు పంట నష్ట పరిహారాన్ని చెల్లించే విధంగా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రమేష్ గౌడ్, నరేందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ అనంతరెడ్డి, ఎంపిటిసి మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ జగ్గ అశోక్ గౌడ్, ఏడిఏ పద్మ, తహసీల్దార్ నాగవర్ధన్ ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ ప్రజా ప్రతినిధులు అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయానికి విరాళం

నవతెలంగాణ-పాపన్నపేట



మండల కేంద్రమైన పాపన్నపేటలోని పురాతన హనుమాన్ ఆలయ పునర్నిర్మాణానికి హైకోర్టు న్యాయవాది బీజేపీ సీనియర్ నాయకుడు తాళ్లపల్లి రాజశేఖర్ లక్ష రూపాయల ఆర్థిక విరాళం అందజేశారు.. మంగళవారం పాపన్నపేటలో హనుమాన్ ఆలయానికి చేరుకుని స్థానిక సర్పంచ్ గురుమూర్తి గౌడ్ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్‌తో పాటు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు చేశారు.. గ్రామస్తుల కోరిక మేరకు ఆలయ పునర్నిర్మాణానికి రూ.1.00,116 లను విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు కిషన్ రెడ్డి, బీకొండ రాములు. రవీందర్ గౌడ్, నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు పోతే దారు మల్లన్న, ఉప్పరి వెంకటేశం. డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్, యువజన సంఘాల సభ్యులు గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఆలయ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

ప్రతి గింజను కొనుగోలు చేసి ఆదుకుంటాం

ఎఫ్‌డీసీ చైర్మెన్ వంటేరు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అనవసరంగా ఆందోళన చెందవద్దని రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తూప్రాన్ మండలంలోని తూప్రాన్, నాగులపల్లి, వెంకటరత్నాపూర్, బ్రాహ్మణపల్లి, మనోహరాబాద్ మండలంలో దండుపల్లి వద్ద పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమ పథకాలతో ఆదుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. రైతులకు రైతు బంధు, రైతు భీమా, సాగుకు 24 గంటల ఉచిత విద్యుత్ లాంటి అనేక సంక్షేమ పథకాలు తీసుకురావడంతో రాష్ట్రంలో అత్యధికంగా పంటలు పండి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నట్టు తెలిపారు. అకాల వర్షాలు వడగండ్ల వర్షాలతో పంట నష్టం జరిగితే రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రాష్ట్రంలో రైతులకు భరోసా కల్పించడంతో పాటు రైతాంగానికి అండగా సీఎం కేసీఆర్ ఉన్నారన్నారు. రైతులు పండించిన పంటను నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే గిట్టుబాటు ధరకు అమ్మాలని, దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. మేలు రకం ధాన్యానికి 2060, రెండవ రకం ధాన్యానికి 2040గా గిట్టుబాటు ధరనిచ్చి కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ తహశీల్దార్ భిక్షపతి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కొక్కొండ దీపక్‌రెడ్డి, ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్



జావీద్ పాషా, మనోహరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్, తూప్రాన్ మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, ఎంపీటీసి పొట్టొల్ల లత వెంకటగౌడ్, నాయకులు పంజా భిక్షపతి, శ్రీహరిగౌడ్, తూప్రాన్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కావేరిగారి భగవాన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, తూప్రాన్ పట్టణ పార్టీ అధ్యక్షులు సరాఫ్ సతీష్‌చారి, నాయకులు రఘుపతి, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో జీవించాలి

- ఎమ్మెల్యే రఘునందన్ రావు



నవతెలంగాణ-మిరుదొడ్డి

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ఉన్నతమైన జీవన ప్రమాణాలతో జీవించాలని ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధి రుద్రారం గ్రామంలో దివ్యాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిధులతో రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన అర్హులైన దివ్యాంగులకు ట్రైసైకిళ్లను పంపిణీ చేస్తున్నామన్నారు. నిత్యజీవితంలో దివ్యాంగులు సులభతరంగా మెరుగైన జీవితం గడపాలన్నారు. ఉన్నతమైన లక్ష్యసాధనతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాంతవ్వ, ఏసిఎస్ డైరెక్టర్ రమేష్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి బాలేష్ గౌడ్, మండలాధ్యక్షుడు దేవరాజు, నాయకులు బిక్షపతి, కనకరాజు, భాను, నవీన్ రావు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 4



సిద్దిపేట

బుధవారం 03 మే 2023

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని లక్ష్మీపూర్, బేగంపేట, వడ్లూర్ గ్రామాల్లోని లబ్ధిదారులకు మంగళవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. నిరుపేదల జీవితాల్లో కల్యాణ లక్ష్మి ఆడబిడ్డల కుటుంబాలు ఆర్థికంగా చేయూతనందిస్తోందని ఎమ్మెల్యే రసమయి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత, ఆ యా గ్రామాల సర్పంచులు ముక్కీస తిరుపతి రెడ్డి, చింతలపల్లి సంజీవ రెడ్డి, అనుబంధ కమిటీల నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

మండల కేంద్రానికి చెందిన చింతకింది పర్శరాములు, పెరుకబండ గ్రామానికి చెందిన పర్శరాం లక్ష్మీపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఇరువురిని పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

సెల్ ఫోన్ పోగొట్టుకున్నట్లైతే సీఈఐఆర్ యాప్ ద్వారా అప్లై చేసుకోవాలి

- తొగుట సీఐ కమలాకర్



నవతెలంగాణ-తొగుట

ఎవరైనా సెల్ ఫోను పోగొట్టుకున్నట్లైతే సీఈఐఆర్ యాప్ ద్వారా అప్లై చేసుకోవాలని తొగుట సీఐ కమలాకర్ సూచించారు. మంగళవారం సీఐ కార్యాలయంలో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన మెంగారం పవన్ కుమార్ తన సెల్ ఫోన్‌ను ఫిబ్రవరి 22 వ తేదీన మండల కేంద్రం పరిధిలో పోగొట్టుకున్నాడు. ఆ ఫోన్ ను పోలీసులు సీఈఐఆర్ యాప్ ద్వారా గుర్తించి దొరికిన వ్యక్తి నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ కర్ణాకర్ రెడ్డితో కలిసి బాధితునికి అందజేశారు. పోలీసులు పోయిన సెల్ ఫోన్ అందజేయడంతో బాధితుడు హర్షం వ్యక్తం చేశా రు. అనంతరం సిఐ మాట్లాడుతూ ఎవరైనా ఫోను పోగొట్టుకున్నట్లైతే సీఈఐఆర్ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. తెలియని వ్యక్తులు ఫోన్ అమ్మినా కొనవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

దళిత బంధులో అవినీతి ఎమ్మెల్యేల చిట్టా విప్పాలి

- ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ బింగి పవన్ కళ్యాణ్ మాదిగ

నవతెలంగాణ-సిద్దిపేట

దళిత బంధు పథకంలో లబ్ధిదారుల వద్ద రూ 2 నుంచి రూ.3 లక్షలు తీసుకున్న ఎమ్మెల్యేల చిట్టాను ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల ముందు వెంటనే బహిరంగపరచాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ బింగి పవన్ కళ్యాణ్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అవినీతి లేని పాలనను అందిస్తామని, కన్న కొడుకు తప్పు చేసినా సహించేది లేదని మాట్లాడిన కేసీఆర్, ఇప్పుడు ఆయన వద్దనే లీస్టు ఉందని చెప్పి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సెక్రెటరియట్‌కు డా. బి ఆర్ అంబేద్కర్ పేరు పెడుతూ దళితోద్ధారకుడుగా ప్రచారం చేసుకోవడం కేసీఆర్ మోసపూరిత రాజకీయాలకు పరాకాష్ట అని అన్నారు. అవినీతికి పాల్పడుతున్న ప్రభుత్వ వైఖరిని దళిత ప్రజలు గమనించి రాజకీయంగా తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

పంచాయతీ కార్మికులకు పేస్కేల్ అమలు చేయాలి

- ఎంపీఓకు సమ్మె నోటీస్ అందజేసిన కార్మికులు

నవతెలంగాణ-బెజ్జంకి



గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ కార్మికులకు పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీఓ విష్ణువర్ధన్‌కు కార్మికులు సమ్మె నోటీస్ అందజేశారు. సమ్మె నోటీస్‌లో పొందుపర్చిన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేలా ప్రత్యేక చొరవ చూపాలని గ్రామ పంచాయతీ కార్మికులు విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లోని మల్టీపర్పస్ కార్మికులు పాల్గొన్నారు.

మాయావతి సభలు విజయవంతం చేయాలి

- అంబేద్కర్ చౌరస్తా గోడపత్రిక విడుదల
- బీఎస్పీ మండల అధ్యక్షుడు నర్సింలు



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింలు అధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ చౌరస్తాలో గోడ పత్రికలను విడుదల చేశారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో దుబ్బాక నియోజక వర్గ ఇంచార్జి అణాజీపుర్ సంజీవ్,ప్రధాన కార్యదర్శి బొల్లం రాజేష్, కన్వీనర్ శ్రీరాముల మాట్లాడుతూ బెహెంజి మాయావతి ఈ నెల 7వ తేదీన హైదరాబాద్ సరూర్ నగర్‌లో జరిగే తెలంగాణ ఆత్మ గౌరవ సభలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ ఉపాధ్యక్షులు ఉడుత స్వామి,రాయపోల్ మండల అధ్యక్షులు సొక్కమ్ స్వామి, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల కృష్ణ, సూరంపల్లీ అధ్యక్షులు చామంతి నర్సింలు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించాలి

- ఎంపీపీ శ్రీదేవి చంద్రరావు



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ఎంపీపీ శ్రీదేవి చంద్రరావు అన్నారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చిన్న గుండవెల్లి, ఇర్కోడ్, తోర్నాల, చింతమడక, సీతారాంపల్లి, మాచాపూర్, గ్రామాలలో ఐకెపి కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేసిన ధాన్యాన్ని గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొద్ది రోజులు క్రితం అకాల వర్షం కారణంగా పంటలు దెబ్బతినడం చాలా బాధాకరమన్నారు. నష్టపోయిన రైతులు ఏఈఓ ద్వారా పేరు నమోదు చేసుకొని ప్రభుత్వ సాయం పొందాలన్నారు. ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యాదయ్య, సర్పంచ్ రఘోంత్తం రెడ్డి, దేవయ్య, హంసకేతన్ రెడ్డి, ఎల్లవ్వ, పంజా భాగ్యలక్ష్మి బాలయ్య, ఎంపిటిసిలు బాబు, చంద్రం, ఏపీఎం విజయనిర్మల సీసీ హనుమంత్ రెడ్డి ఉప ఉప సర్పంచ్ స్వామి, శ్రీనివాస్, మహేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిట్ల బాలరాజు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రవీందర్, ఏఈవో గీత, కల్పన, నాయకులు నాగరాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పరువు తీస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ రాష్ట్రంలో దోచుకున్నది చాలది అన్నట్లుగా, విదేశాలకు వెళ్లి మరి అక్రమంగా సంపాదించేందుకు బీఆర్ఎస్ నాయకులు అడ్డదారులు తొక్కి తెలంగాణ పరువు తీస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆరోపించారు. సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి క్యాసినో కింగ్ చీకోటి ప్రవీణ్‌తో కలిసి థాయిలాండ్‌లో క్యాసినో నిర్వహిస్తూ పోలీసులకు పట్టుబడ్డారని తెలిపారు. చీకోటి ప్రవీణ్‌ను అదుపులోకి తీసుకున్న తర్వాత చిట్టి దేవేందర్ రెడ్డి పేరు బయటికి రాగానే తనకు సంబంధం లేదంటూ బీఆర్ఎస్ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పారన్నారు. తీరా థాయిలాండ్ పోలీసులు చిట్టి దేవేందర్ రెడ్డి క్యాసినో నిర్వహిస్తున్నారని అరెస్టు చేశారని, వెంటనే చిట్టి దేవేందర్ రెడ్డిని, ఆయన భార్య చిట్టి మాధురిని పార్టీ నుంచి సస్పెండ్ చేసి, పార్టీ నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. దొంగలకు సద్ది కట్టేలా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బీజేపీకి చెందిన నాయకుడు నిరుద్యోగులకు ఉద్యోగం కల్పిస్తానని మాయమాటలు చెబుతూ కోట్లు సంపాదించారని అలాంటి వారికి ఈ పార్టీలు పెద్దపీట వేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తప్పెట శంకర్, బర్మా రామచంద్రం, రాములు, బిక్షపతి , సిద్దిపేట మైనార్టీ పట్టణ ఉపాధ్యక్షులు ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలారా మీకు సమ్మతమేనా?

- రెండోసారి అధికారం కోసం సర్పంచుల ఎత్తుగడలు
- వచ్చే ఎన్నికల్లో ప్రస్తుత రిజర్వేషన్ ఉంటుందని అంచనా
- ప్రజలను మచ్చిక చేసుకోవడానికి వ్యయప్రయాసలు
- మరోసారి ప్రజాక్షేత్రంలో పరీక్షించుకోవడానికి పావులు కదుపుతున్న సర్పంచ్‌లు

నవతెలంగాణ- బెజ్జంకి

ఒకసారి అధికారం అనుభవించిన సర్పంచులు రెండోసారి అధికారం దక్కించుకోవడానికి అనేక ఎత్తుగడలు వేస్తున్నారు. ప్రజలతో మమేకమై చేయాల్సిన పనులన్నీ చేస్తున్నారు. గ్రామ పంచాయతీల సర్పంచుల రిజర్వేషన్ 10 ఏండ్ల వరకు యథావిధిగా ఉంటుందని గత స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మరోసారి అవకాశం ఉంటుందనే అంచనాలతో ప్రస్తుత సర్పంచులు చర్చించుకుంటున్నారు. సర్పంచుల పదవీకాలం చూస్తుండగానే నాలుగు ఏండ్లు గడిచింది. ఇంకా 9 నెలల పదవీకాలం మిగిలి ఉంది. మండలంలో 23 గ్రామ పంచాయతీలుంటే ఇందులో 6 నూతన గ్రామ పంచాయతీలున్నాయి. 2018లో అధికారం చేపట్టిన సర్పంచులు 2019 డిసెంబర్ నెలలో వచ్చిన కోవిడ్-19 కారణంగా గ్రామపంచాయతీ సర్పంచుల పదవీ కాలం 2 ఏండ్లు వృథా అయిందన్న భావనలో ఉన్నారు. మళ్లీ 2022 నుంచి సర్పంచులు క్రమక్రమంగా అధికారాన్ని అనుభవిస్తూ వస్తున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం దీన్ దయాల్ ఉపాధ్యాయ్ ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులను మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు అందుకున్నారు. దీంతో సర్పంచ్‌ల్లో మరింత ఉత్సాహం నెలకొంది. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ వచ్చే ఎన్నికల్లో కూడా ఉంటుందనే అంచనాలతో వచ్చే ఎన్నికల్లో అవకాశాన్ని జారవిడుచుకోవద్దన్న పట్టుదలతో ఉన్నారు. మరోసారి ప్రజాక్షేత్రంలో పరీక్షించుకోవడానికి సర్పంచ్‌లు పావులు కదుపుతున్నారు. మూడు ఏండ్లపాటు ఎంతో కఠినంగా వ్యవహరించిన సర్పంచులు సైతం తర్వాత ప్రజలతో కలిసి కార్యక్రమాలు చేస్తున్నారు. పార్టీ అగ్ర నాయకులకు ఎమ్మెల్యేకు పూర్తి విధేయతగా ఉంటూ వస్తున్నారు. వ్యయప్రయాసలకు ఓర్చుకుని సహనంతో ప్రజలకు ఏ అపద వచ్చినా అందుబాటులో ఉంటున్నారు. వివాహాలు ఇతర కార్యక్రమాలకు హాజరవుతూ వివిధ రూపాల్లో సహాయాన్ని అందిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ విషయంలో ఉదాసీన వైఖరి కారణం కూడా వీరికి కలిసి వస్తున్నది. రియల్ ఎస్టేట్ విషయంలో కఠినంగా వ్యవహరించి అడ్డుకున్న సర్పంచులు ఇటీవల కాలంలో వాటిని ప్రోత్సహిస్తూ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారు. ప్రజలు తమవైపే ఉండేలా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం గతంలో ప్రకటించిన విధంగానే రిజర్వేషన్లు అమల్లో ఉంటే ఈసారి వారే ఎక్కువ మంది సర్పంచ్ పోటీలో ఉండే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. రెండోసారి బరిలో నిలిచేలా పావులు కదుపుతున్న ప్రస్తుత సర్పంచులపై ప్రజలు సమ్మతిగా ఉన్నారో? కొత్త వారికి అవకాశం కల్పిస్తారో లేదో వేచి చూడాల్సిందే.



కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీపీ గాంధారి లతా నరేందర్‌రెడ్డి



నవతెలంగాణ-తొగుట

రైతులు వరిధాన్యం కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని తొగుట మార్కెట్ యార్డులో ఐకెపి,రాంపూర్ వాగ్గడ్డ వద్ద పిఏసీఎస్ ఆధ్వర్యంలో వరిధాన్యం కేంద్రాలను పిఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్యలతో కలిసి వరి ధాన్యం కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అకాల వర్షాలతో రైతులకు తీరని నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. పీఏసీఎస్ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్యలు మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అకాల వడగండ్ల వర్షాలతో మండలంలోని పలు గ్రామాల రైతులకు తీరని నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తంచేశారు. రైతులు పం డించిన పంట చివరి గింజ వరకు వరిధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవో మోహన్, ఐకేపీ ఎపిఎం ముగ్దుమ్ అలీ, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు బోధనం కనకయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి,పిఏసీఎస్ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, సర్పంచ్ పాగాల కొండల్ రెడ్డి, ఎంపీటీసీ సుతారి లలిత రమేష్, డైరెక్టర్లు నరేందర్ గౌడ్, బాల్ రెడ్డి, సంతోష్ యాదవ్, అనిల్, ఎన్నాం మహిపాల్ రెడ్డి, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు స్వప్న, సీసీ వరలక్ష్మి, సీఏ లావణ్య, దేవవ్వ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో రోడ్డు కల్వర్టు నిర్మించుకున్న రైతులు

నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామానికి చెందిన 20 మంది రైతులు తమ సొంత వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు నక్కొని ఒర్రె ప్రమాదకరంగా ఉండడంతో అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోకపోవడంతో రైతులే తమ సొంత వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు 300 మీటర్ల మట్టి రోడ్డు నక్కొని ఒర్రెపై కల్వర్టు నిర్మించుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమది దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామమని, 20 మందికి చెందిన 80 ఎకరాల వ్యవసాయ భూములు నంగునూరు మండల శివారులో ఉంటుందన్నారు. ఉపాధి హామీలో తమకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఒర్రెపై కల్వర్టు నిర్మించాలని దూల్మిట్ట నంగునూరు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు దీంతో వ్యవసాయ బావుల వద్దకు వెళ్లేందుకు 80 ఎకరాల రైతులను ఎంపిటిసి చేట్కూరి కళ్యాణి కమలాకర్ యాదవ్ రైతులను ఏకం చేయడంతో రైతులందరం కలిసి ఐదు లక్షల రూపాయలతో 300 మీటర్ల మట్టిరోడు నక్కొని ఒర్రెపై కల్వర్టు నిర్మించుకున్నట్లు వారు తెలిపారు.



సూరంపల్లి సర్పంచ్‌ను సస్పెండ్ చేయాలి

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పెద్ద లింగన్న గారి శంకర్

నవతెలంగాణ-దౌల్తాబాద్

భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గోనకుండా రాష్ర ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించడంతో పాటు ఉపసర్పంచ్ దళితులను అవమానపర్చిన సూరంపల్లి సర్పంచ్ నర్సింలును సర్పంచ్ పదవి నుంచి సస్పెండ్ చేయాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పెద్ద లింగన్నగారి శంకర్ డిమాండ్ చేశారు. సర్పంచ్‌ను సస్పెండ్ చేయాలని మంగళవారంనాడు దౌల్తాబాద్ మండల అభివృద్ధి అధికారి రాజేష్ కుమార్ ఉప సర్పంచ్ బొల్లం స్వామితో కలిసి వినతిపత్రం సమర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ జయంతి వేడుకల్లో సర్పంచ్ ఇతర ప్రజా ప్రతినిధుల పాల్గొనక పోవడంపై సూరంపల్లి వాట్సప్ గ్రూప్‌లో ప్రశ్నించిన పాపానికి గ్రామ సర్పంచ్ పిల్లల తల్లిదండ్రులకు ఫోన్ చేసి సర్పంచ్ అనే స్థాయిని మరిచి బూతులు తిడుతూ మీ బతుకులు ఎంత అంటు పోలీస్ కేసులు పెడుతానని ఎస్ఐ., సీఐ, కమిషనర్ లకు చెప్పి సంగతి చెపుతానని మా కుటుంబ విషయాలలో జోక్యం చేసుకుంటున్న



గ్రామ సర్పంచ్‌పై ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం, ఐపిసిల కింద కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను గ్రామాలలో జరుపాలని, విగ్రహలను శుభ్ర పరుచాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినప్పటికి తమకు అధికారికంగా జరపాలని అదేశాలు రాలేదని తప్పుదోవ పట్టిస్తు అంబేద్కర్ జయంతి జరపనందుకు, గ్రామంలో జరిగిన జయంతి ఉత్సవాలలో పాల్గొనకుండా నిర్లక్ష్యం, వివక్ష పాటించి తిరిగి దళిత యువకులను అవమానపరుస్తూ కేసులు పెడుతానని బెదిరింపులకు పాల్పడుతున్న సర్పంచ్‌పై చర్యలు తీసుకొని అయన నుంచి తమకు రక్షణ కల్పించాలని, ఇప్పటికే సర్పంచ్‌పై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సైతం పిర్యాదు చేశామని గుర్తు చేశారు. సర్పంచ్‌ను సస్పెండ్ చేసే వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు.

కళాకారుడు శేఖర్‌కు అంబేద్కర్ పురస్కారం

నవతెలంగాణ-దౌల్తాబాద్

ఇటీవల 125 అడుగుల అంబేద్కర్ విగ్రహన్ని ఆవిష్కరించిన తెలంగాణ ప్రభుత్వానికి 'కృతజ్ఞతా సభ'ను దిశా గ్రామీణ సేవా సంస్థ చైర్మన్ డాక్టర్ గొల్లబోయిన అంబేద్కర్, సీనియర్ జర్నలిస్టు బండారు రాజు ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి ఎన్.బాలాచారి మాట్లాడుతూ ప్రపంచ మేధావి సమతా మూర్తి బాబాసాహెబ్ అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన కోరారు. దిశా ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ సామాజిక ఆర్థిక రాజకీయ, విద్య రంగాలలో విశేష కృషి చేసిన వారిని గుర్తించి వారిని ప్రోత్సహించేందుకు సంస్థ కృషి చేస్తున్నదని ఆయన అభినందించారు. ఆశా వర్కర్ నుంచి మొదలుకొని ప్రొఫెసర్లు సైంటిస్టులు రీసెర్చ్ స్కాలర్స్ జర్నలిస్టులు, డాక్టర్లను సన్మానించడం జరిగిందని ఇది గొప్ప విషయమన్నారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలందించిన పలువురికి అంబేద్కర్ స్ఫూర్తి పురస్కారాలను అందజేశారు. సిద్దిపేట జిల్లాలో కొన్ని ఏళ్లుగా కళా రంగంలో సేవలందిస్తున్న సందుర్ల శేఖర్‌కు అంబేద్కర్ స్ఫూర్తి పుర స్కారం 2023ను అం దజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ తనకళా సేవను గుర్తించి అవార్డుతో సత్కరించిన దిశ సంస్థకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ సుధాకర్, ప్రొఫెసర్ మంచాల లింగ స్వామి, పాల్గొన్నారు.



కల్యాణం కమనీయం

- అంత్యంత వైభవంగా రేణుకా ఎల్లమ్మ కల్యాణం
- హాజరైన ఎమ్మెల్సీ, ఎఫ్డీసీ చైర్మన్



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్‌లోని భావానందపూర్ రోడ్డులో గల శ్రీ రేణుక ఎల్లమ్మ కల్యాణం గౌడ సంఘం అద్వర్యంలో అంత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవానికి ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డిలు వేరు వేరుగా హజరై అమ్మవారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణ మహోత్సవాన్ని భక్తులు ఆదిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు సుర్వీ బాలనర్సయ్య, కృష్ణమూర్తి, శ్రీనివాస్, బలరాజు, వెంకటేష్, బాలకృష్ణ, సైదులు, బాబు, నగేష్, శ్రీకాంత్, తదితరులున్నారు.

కల్యాణ మహోత్సవానికి హజరైన ప్రజాప్రతినిధులు

శ్రీ రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవానికి హజరైన వారు మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, గంగాపూర్-యూసుప్ ఖాన్ పల్లి సర్పంచ్ గడ్డం ప్రసాద్, రైతు బంధు సమితి మండలాధ్యక్షులు సాయిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, రంగనాయక ఆలయ చైర్మెన్ టి.బిక్షపతి, ఎంపీటీసి సాయిరెడ్డి చైతన్య శంకర్ రెడ్డి, కొండ పోచమ్మ ఆలయ డైరెక్టర్ మాదవరెడ్డి, అత్మ కమిటి డైరెక్టర్ సంతోష్ రెడ్డి వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్ చారి, మాజీ ఎంపీటీసి సాయిరెడ్డి గీతా రాంరెడ్డి, నాయకులు మొర్సు శ్రీనివాస్ రెడ్డి, బాపుపరెడ్డి, గోపాల్ రెడ్డి, అజయ్ రెడ్డి, గడ్డం ప్రవీణ్, పుట్ట అంజనేయులు, సాయిరెడ్డి, కిషోర్ రెడ్డి, పాపోల్ల రాజు తదితరులున్నారు.

అన్నదాతలు అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం

- ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి
- పంట నష్టపోయిన రైతులకు ప్రతాప్ రెడ్డి భరోసా



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల వ్యాప్తంగా అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు అధైర్య పడొద్దని.ప్రభుత్వం తరుపున పరిహారం ఇచ్చి ఆదుకుంటామని రాష్ట్ర ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి తెలిపారు. మండలంలోని ఆనంతసాగర్, తిమ్మాపూర్ గ్రామల్లో స్థానిక సర్పంచ్‌లు లావణ్య మల్లేశం, లక్ష్మీ రమేష్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి నష్టపోయిన పంటలను మంగళవారం పరిశీలించారు. వడగండ్ల వానతో తీవ్రంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరుపున ఆదుకుంటామన్నారు. ప్రకృతి వైపరీత్యం మన మండలంలోనే ఎక్కువ నష్టపోయేలా చేయడం బాధాకరమన్నారు. ప్రభుత్వం తరపున నష్టపోయిన రైతులను ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కుమార్, మహేందర్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఉచిత కరాటే శిక్షణ శిబిరం ప్రారంభం



నవతెలంగాణ-జగదేవపూర్

జిల్లా యువజన క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జగదేవపూర్ మండలం కేంద్రంలో మంగళవారం వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ బాలేశం గౌడ్, ఎమ్ ఇఓ ఉదయ్ భాస్కర్ రెడ్డి, స్థానిక నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వలన క్రమశిక్షణ, స్వీయ రక్షణ, దేహదారుడ్యం అలవడుతుంది. గ్రామంలోని 14 సంవత్సరాలలోపు బాలబాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇంత మంచి అవకాశాన్ని కల్పించిన కార్యక్రమ నిర్వాహకులు, కరాటే కోచ్ అంజనేయులును వారు అభినందించారు. ఈ వేసవి శిక్షణ శిబిరం నేటి నుంచి మే 31 వరకు ప్రతి రోజు ఉదయం 6:00 నుండి 8:00 గంటల వరకు తరగతులు నిర్వహిస్తామన్నారు. క్రమం తప్పక విద్యార్థులు హాజరు కావాలని కార్యక్రమ నిర్వాహకులు అంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలో వార్డులో సీసీ రోడ్డు నిర్మాణం పనుల కోసం మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. వార్డులో టీయు ఎఫ్ఐడిసి రూ. 23 లక్షల నిధులతో పనులు ప్రారంభించమన్నారు. నాణ్యత పనులను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిరియాల రమేష్, కౌన్సిలర్ బొజ్జ హరీష్ ,మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, యండి ఆయూబ్ , సభ్యులు, యండి, రవీందర్, బత్తుల చంద్రమౌళి కాంట్రాక్టర్ మాధవరెడ్డి, నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పూర్వపు పహాణీలపై సత్వర చర్యలు

- అసిస్టెంట్ కలెక్టర్, ఇంచార్జీ ఆర్డీఓ ఫైజన్ అహమ్మద్



నవతెలంగాణ-బెజ్జంకి

దరఖాస్తుదారులకు పూర్వపు పహణీల అందజేతలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దృష్టికి రావడంతో సమస్యను త్వరితగతిన పరిష్కరించేలా ప్రత్యేక చొరవ చూపుతామని అసిస్టెంట్ కలెక్టర్, హుస్నాబాద్ ఇంచార్జీ ఆర్డీఓ ఫైజన్ అహమ్మద్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయాన్ని ఇంచార్జీ ఆర్డీఓ ఫైజన్ అహమ్మద్ ఆకస్మికంగా సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. కార్యాలయంలోని అధికారుల నుంచి ఎదురయ్యే సమస్యలను నేరుగా ఆర్డీఓకు పిర్యాదు చేయాలని సూచించారు. ధరణి పోర్టల్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఆర్డీఓ తెలిపారు.

తెలంగాణ రైతు సంఘంలో సంతోష్‌రెడ్డి చేరిక



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యాలయంలో మంగళవారం నారాయణఖేడ్‌కు చెందిన రైతు సంతోష్‌రెడ్డి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు సమక్షంలో రైతుసంఘంలో చేరారు. ఈ సందర్భంగా జయరాజు సంతోష్‌రెడ్డికి సంఘం కండువా వేసి ఆహ్వానించారు. నిరంతరం రైతు శ్రేయస్సు కోసం, రైతు ఉద్యమాల పరమావధిగా పని చేసే తెలంగాణ రైతు సంఘం లో సంతోష్‌రెడ్డి చేరిక రైతు ఉద్యమాలకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్యం, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కూరాకుల రాజయ్య, నాయకులు యాదవ రెడ్డి ,శ్రీనివాస్, నాయకులు దత్తు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి జేపీఎస్‌ల వినతి..



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండల ఎంపీడీవో కార్యాలయం నుంచి జేపీఎస్‌లు ర్యాలీ చేపట్టారు. అనం తరం అంబేద్కర్ విగ్రహానికి తమ డిమాం డ్లు అమలు కోసం వినతిపత్రం అందజేశారు. జేపీఎస్‌లు అరుణ జ్యోతి, ఈశ్వర్, సునీల్‌సింగ్, లక్ష్మి ఉన్నారు.



రాయికోడ్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజే శారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం నుంచి ర్యాలీ ప్రదర్శన నిర్వహిం చారు. పంచాయతీ కార్యదర్శులు రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు

బైకును ఢీకొట్టిన కారు.. వ్యక్తి మృతి



నవతెలంగాణ-న్యాల్కల్

అతివేగంగా వచ్చిన కారు ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన జహీరాబాద్ - బీదర్ రోడ్డులో గంగ్వార్ శివారులో జరిగింది. రూరల్ సీఐ నోముల వెంకటేష్, ఎస్సై వినయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. బీదర్ జిల్లా యాకత్‌పూర్ గ్రామానికి చెందిన అబ్దుల్ సమద్ (55).. తన మనవడికి ఆరోగ్యం బాగాలేకపోవడంతో కూతురితో పాటు గంగ్వార్ శివారులో గల సాహెబ్ వద్దకు బైక్‌పై ముగ్గురూ కలిసి వెళ్లారు. అయితే కూతురిని, మనవడిని అక్కడ దించి.. టిఫిన్ కోసమని గంగ్వార్ చౌరస్తాకు సమద్ వెళ్తున్నాడు. ఈ క్రమంలో బీదర్ వైపు నుంచి టీఎస్07ఎఫ్కె 2853 నెంబర్ గల కారు అజాగ్రత్తగా, అతివేగంగా వచ్చి ఎదురుగా వస్తున్న అబ్దుల్ సమద్ బైక్‌ను ఢీకొట్టింది. దీంతో అతనికి తీవ్ర గాయాలు కాగా.. ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. మృతుడి కుమారుడు ఇలియాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హద్నూర్ ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు.

సీపీఐ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఝరాసంగం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంభిస్తున్న ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ ఇంటింటి ప్రచారం చేపట్టింది. మండల కేంద్రంలో సీపీఐ జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు అజారుద్దీన్ ఆధ్వరంలో మంగళవారం చేపట్టిన ప్రచారంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కేంద్రం ప్రయివేటు పరం చేస్తున్నదన్నారు. కాబట్టి కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మైనోద్దీన్, నాయకులు ఖలీల్ యూసుఫ్ గోపాల్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

క్రాంతన్న ప్రభంజనం చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం

నవతెలంగాణ-మునిపల్లి

ఇంటలిజెంట్ రిపోర్ట్స్ అంటూ.. 'ఎమ్మెల్యే క్రాంతి అవుట్, క్రాంతి పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, కేసీఆర్ చేయించిన సర్వేలో వెల్లడైందని.. అభ్యర్థి మారిస్తేనే గెలిచే అవకాశం, కాంగ్రెస్‌కు 83శాతం మంది అనుకూలం' అంటూ శనార్థి తెలంగాణ పత్రికలో వచ్చిన కథనాన్ని బీఆర్ఎస్ నాయకులు కొన్నింటి ప్రవీణ్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఆధారాలు లేకుండా.. ఇలా రాయడం సరికాదు అన్నారు. ఇంటలిజెంట్ రిపోర్ట్స్ ప్రభుత్వనికి ఇస్తారు కానీ శనార్థికి వస్తారా అని అన్నారు. ఆధారాలు ఉంటే ఎందుకు బహిర్గతం చేయలేదన్నారు.

గురుకుల విద్యార్థులు సురక్షితంగా ఇంటికి..

నవతెలంగాణ-మునిపల్లి

ఇటీవలే ఫుడ్ పాయిజన్‌తో ఆసుపత్రిలో చేరిన మండలంలోని బుదేరా చౌరస్తాలో గల గురుకుల మహిళా డిగ్రీ కళాశాలకు చ ఎందిన 14 మంది విద్యార్థులు ఇంటికి చేరుకున్నారు. వారి ఆరోగ్యం మెరుగు పడడంతో డాక్టర్లు డిశ్చార్జ్ చేశారు. కాగా విద్యార్థుల చికిత్సకు సహకరించిన కలెక్టర్, ఎమ్మెల్యేతోపాటు పలువురికి ప్రిన్సిపల్ ఆరిఫా తహసిన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మునిగేపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-కల్హేర్

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆదేశాలతో నిజాంపేట మండలంలోని మునిగేపల్లి గ్రామంలో జిల్లా కో-ఆపరేటివ్ మారెక్టింగ్ సొసైటీ (డిసిఎంఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని జెడ్పీటీసీ నరసింహారెడ్డి సర్పంచ్ నవాబ్ పటేల్‌తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ.. రైతులు పండించిన అన్ని రకాల పంటలకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తూ.. డీసీఎంఎస్, పీఏసీఎస్, ఐకెపి సెంటర్ల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నదన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా.. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ సీఈవో స్వప్న, ఏఈఓ కృష్ణవేణి, నాయకులు నారాయణ, భూమయ్య ఆనంద్, రాములు, దుర్గయ్య, వార్డు మెంబర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగి దెబ్బతిన్న వరి పంటల పరిశీలన..

వారం రోజులుగా ఈదురుగాలులతో కూడిన అకాల వర్షాలకు మునిగేపల్లిలో దెబ్బతిన్న వరిపంటలను జెడ్పీటీసీ నరసింహారెడ్డి మంగళవారం పరిశీలించారు. బోయిని దుర్గవ్వ, బోయిని నారాయణ రైతులకు చెందిన 5 ఎకరాల పంట నీటిలో మునిగి దెబ్బతిన్నదని ఆయన తెలిపారు. కల్హేర్, నిజాంపేట మండలాలలోని నాలుగు క్లస్టర్లలో ఇటీవల కురిసిన వర్షానికి వరి పంట ఎంత మేరకు దెబ్బతిని నష్టం జరిగిందో.. ఎంతమంది రైతులు ఉన్నారో పక్క సర్వే చేసి ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. నష్టపోయిన రైతులకు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డితో మాట్లాడి న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. గ్రామాల ఏఈవోలు కరెక్ట్ రిపోర్టు తీసుకొని ఉన్నతాధికారులకు నివేదికలు పంపాలన్నారు. సర్పంచ్ నవాబు పటేల్, ఏఈఓ కృష్ణవేణి, రైతులు బోయిని నారాయణ తదితరులున్నారు.

సీపీఐ ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేటలో మంగళశారం ప్రారంభమైన సీపీఐ ప్రజా చైతన్య యాత్ర ఈనెల ఐదో తారీఖు సంగారెడ్డి నియోజకవర్గంలో సాగుతుందని.. ప్రతీ ఒక్కరూ ఈ యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పీ వినోద ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయం ఎదుట చైతన్య రథాన్ని జెండా ఉపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పేదల, కార్మికుల కోసం కోసం నిరంతరం పోరాడే పార్టీ సీపీఐ అని అన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో స్వర్గీయ కామ్రేడ్ నాన్‌రెడ్డి నాయకత్వంలో పదివేల ఎకరాల ప్రభుత్వ భూమిని లాక్కొని పేదలకు ఇళ్ల స్థలాలు భూములను పంపిణీ చేసిందన్నారు. సదాశివపేట, పటాన్ చెరు, జహీరాబాద్, నారాయణఖేడ్, లాంటి ప్రాంతంలో అనేక మంది నిరుపేదలకు పూరి, గుడిసెలు వేసి పట్టాలు ఇప్పించిందన్నారు. కేంద్రంలో మోడీ గద్దెనెక్కిన తర్వాత రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర నేడు రూ.1200కి చేరిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని బీజేపీ ప్రభుత్వం ప్రయివేటు పరం చేస్తున్నదని విమర్శించారు. మరిన్ని రోజులు మోడి పాలనలో ఉంటే.. పేదలు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితి వస్తుందని దుయ్యబట్టారు. అందుకే మోడని ఇంటికి పంపించాలని.. అందులో భాగంగా ప్రజలని చైతన్యం చేయడానికి సీపీఐ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రజా చైతన్య యాత్రలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండి సాధకులు, ముస్తఫా, చింత గంగయ్య, రెహమాన్, లక్ష్మీ, పూలమ్మ అనసూయ, వాయిదా, యాకుబలి, పాండు, తదితరులు పాల్గొన్నారు.

సబ్‌రిజిస్టార్ కార్యాలయం ప్రైవేట్ బిల్డింగ్‌లోకి తరలించడం సరికాదు



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట సబ్‌రిజిస్టర్ కార్యాలయాన్ని ఓ ప్రయివేటు బిల్డింగ్‌కు తరలించి అత్యధిక అద్దె చెల్లించడం సరికాదని ఎఎస్పార్ టీపీ సంగారెడ్డి అసెంబ్లీ కో-ఆర్డినేటర్ సాయినాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం సదాశివపేటలో ఏర్పాటు చేసిన విలేకర్ల సామావేశంలో ఆయన మాట్లాడారు. సదాశివపేటలో ఎన్నో ప్రభుత్వ కార్యాలయాలు ఖాళీగా ఉన్నప్పటికీ.. అత్యధికంగా అద్దె, పట్టణానికి దూరంగా ఉన్న ప్రైవేట్ బిల్డింగ్‌లోకి సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని మార్చడం సిగ్గు చేటన్నారు. బీఆర్ఎస్ నాయకుల ఒత్తిడి, బిల్డర్ కమిషన్లకు కక్కుర్తికి ఆశపడి అధికారులు ఈ కార్యాలయాన్ని తరలించారని ఆరోపించారు. ప్రభుత్వ భవనా లోనే సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని డివాండ్ చేశారు. సదాశివపేటలో ప్రభుత్వ భూములు, చెరువు కుంటల్లో అక్రమంగా వెంచర్లను నిర్మిస్తున్నా.. అధి కారులు మాత్రం చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.



చిట్టయ్య మృతి బాధాకరం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రాజోల గ్రామ పంచాయతీ కార్యదర్శి చిట్టయ్య అకాల మృతి బాధాకరమని పలువురు విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు న్యాల్‌కల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆఫీస్ అధికారులు , తోటి పంచాయతీ కార్యదర్శులు చిట్టయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నల్గొండకు చెందిన చిట్టయ్య న్యాల్కల్ మండంలోని రాజోల గ్రామంలో పంచాయతి సెక్రటరీగా పని చేస్తున్నారు. చిట్టయ్య కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ అధికారులు శ్రీనివాస్ జోషి, రాజేష్, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షుడు జగన్నాథ్ రెడ్డి, సెక్రెటరీలు ఈశ్వర్, ఇంద్రజ, సరిన్ రాజ్, శిల్పా, గాయత్రి తదితరులు ఉన్నారు.



కంటి వెలుగును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు పరిధిలోని లక్ష్మీ సాయి మెడోస్ కాలనీలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహా గౌడ్, కమిషనర్ సుజాత చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. కాలనీ పరిధిలోని ప్రతి ఒక్కరూ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కమిషనర్ సుజాత, కాలనీవాసులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ టీపీసీసీ అధ్యక్షుడికి ఘన స్వాగతం

నవతెలంగాణ-న్యాల్‌కల్

కర్ణాటకలోని బీదర్ జిల్లాకు ఎన్నికల ప్రచారానికి వెళ్లిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు, మల్కాజ్‌గిరి ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డికి మంగళవారం గంగ్వార్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని టపాకాయలు కాలుస్తూ ఘన స్వాగతం పలికారు. మండల కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో ఆయన్ను శాలువాలతో సన్మానించారు. స్వాగతం పలికిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డీసీసీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, ముంగి శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ చైర్మెన్ సిద్ధి లింగయ్య స్వామి, జగన్నాథ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెటల్ కుంట తిరుపతి రెడ్డి, మరియంపూర్ కాశీనాథ్, నాగేష్, అబ్బాస్, విఠల్, ముంగి జైపాల్ రెడ్డి, రేజింతల్ శ్రీనివాస్ రెడ్డి , తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.



వీఓఏల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు

నవతెలంగాణ-జోగిపేట

ఐకేపీ గ్రామ సంఘం సహాయకుల (వీ ఓ ఏ) నిరవధిక సమ్మె మంగళవారానికి 16వ రోజుకు చేరుకుంది. వారి సమ్మెకు అక్సానిపల్లి పిఎసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, అందోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివరాజ్, డాకుర్ మాజీ ఎంపిటిసి రమేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేశం, ప్రవీణ్, మాజీ సర్పంచ్ అశోక్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగభూషణం, ప్రవీణ్, హనుమంతు, మల్లేశంలు మంగళవారం సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్, వీఓఏ జిల్లా కోశాధికారి మల్లన్న, వీఓఏలు ఆంజనేయులు, విజయ, స్వప్న, సునీత, సువర్ణ లక్ష్మి, హర్ష చంద్రిక, అనిత రేణుక వీరమని, యం. అశోక్, తదితరులు పాల్గొన్నారు. సుప్రియ, అఫ్సర్, సంజీవ్, వాసవి, బాలయ్య పోచయ్య భాగాయ్య లాయక్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదు

నవతెలంగాణ-అమీన్‌పూర్

ప్రభుత్వ భూములలో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని అమీన్‌పూర్ తహసీల్దార్ దశరథ్ హెచ్చరించారు. మండల పరిధిలోని దయరా గ్రామపంచాయతీ గండిగూడ లోని సర్వేనెంబర్ 330లో సుమారు 14 అక్రమ నిర్మాణాలను తహసిల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ సిబ్బందితో కలిసి పాక్షికంగా కూల్చి వేశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములు, కుంటలు చెరువులను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

విగ్రహ ప్రతిష్ఠకు ఆహ్వాన పత్రిక అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్‌లోగల శ్రీ సంకట విమోచన హనుమాన్ దేవాలయ పున ప్రతిష్ట ఆహ్వాన పత్రికను మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలకు వేరు వేరుగా మంగళవారం బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి అధ్వర్యంలో నిర్వహకులు అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, ఆలయ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు అప్పాల మాధవ శర్మ, నాయకులు మొర్సు కర్ణాకర్ రెడ్డి, ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు సాయిని మహేష్, ట్రస్టు సభ్యులు యావగారి సంతోష్ రెడ్డి, దామోదర్ రెడ్డి, తడిసిన అజయ్ రెడ్డి, పురోహితులు అనంతం పంతులు, కార్తిక్ శర్మ తదితరులున్నారు.

పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాసవి లింగారావు



నవ తెలంగాణ-కొండపాక

గ్రామపంచాయతీ కార్యదర్శులు తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసవి లింగారావు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలతోపాటు ప్రభుత్వ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం చెప్పిన విధంగా నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ పూర్తి అయిన జెపిఎస్ ఓపిఎస్‌లైన పంచాయతీ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి తప్పకుండా ప్రజలు ఓటు రూపంలో గుణపాఠం చెబుతారన్నారు. అవసరమైతే కాంగ్రెస్ పార్టీ తరఫున గ్రామపంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేసే వరకు పోరాడుతామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో అంకిరెడ్డిపల్లి గ్రామ ఉపసర్పంచ్ జాలిగామ నర్సింగరావు నాయకులు ఉన్నారు.

పంచాయతీ సెక్రటరీలకు సంఘీభావం

నవతెలంగాణ-చేగుంట

పంచాయతీ కార్యదర్శుల సమ్మెతో గ్రామపంచాయతీలో పనులకు ఆటంకం కలుగుతున్నాయని సర్పంచ్ మోహన్ రాథోడ్ అన్నారు. ఉమ్మడి చేగుంట మండలం చెట్ల తిమ్మాయపల్లి సర్పంచ్ మంగళవారం మాట్లాడుతూ వృద్ధప్య, వికలాంగులు, వితంతు, ఒంటరి, మహిళలకు పింఛన్లు ఇవ్వాల్సి ఉండగా, అలాగే ఇటీవల పులిగుట్ట తండాలో మాలోతు మార్వొని మరణించిందని ఆమెకు మరణ ధ్రువీకరణ పత్రం పంచాయతీ సెక్రటరీ ఇవ్వాలని, ఇలా అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయాలకు తాళం వేసి వారికి సంఘీభావం తెలుపుతున్నామన్నారు.

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో కొనసాగుతున్న రేణుక ఎల్లమ్మ మహెూత్సవాలకు అర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు సోమవారం రాత్రి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, గ్రామ సర్పంచ్ పంగ కుమార్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మిక నాయకునికి వజ్రోత్సవాల కమిటీ సన్మానం



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హుస్నాబాద్ మనబడి వజ్రోత్సవాల కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన మునిసిపల్ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు సారయ్యను కార్మికులందరి సేవా పక్షాన వజ్రోత్సవ కమిటీ మంగళవారం పాఠశాల ఆవరణలో ఘనంగా సత్కరించి వజ్రోత్సవాల జ్ఞాపకం అందజేశారు. ఈ సందర్భంగా పెద్దబడి వజ్రోత్సవ కమిటీ కన్వీనర్ మాట్లాడుతూ వజ్రోత్సవ కార్యక్రమాలలో వారం రోజులపాటు పలు రకాల సేవలను మునిసిపల్ సిబ్బంది సహాయ సహకారాలు అందించారని, వీరి సేవలు మరువలేనివని కమిటీ సభ్యులు కొనియాడారు. హుస్నాబాద్ పెద్ద బడి వజ్రోత్సవాలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు రావడానికి మునిసిపల్ సిబ్బంది సహకారం ఎంతగానో ఉందని వజ్రోత్సవాల కన్వీనర్ కొండ లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు మనీలా, కేడం లింగమూర్తి, పందిళ్ళ శంకర్, మేకల వీరన్న యాదవ్, కొత్తపల్లి అశోక్, చల్ల రాజు, వెంకటరమణ,చింతకింది శ్రీనివాస్, బూట్ల రాజ మల్లయ్య, రమణారెడ్డి, రాజగోపాలరావు, నైముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే వేసవి శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

నవ తెలంగాణ-గజ్వేల్

జిల్లా యువజన సంక్షేమ, క్రీడల శాఖ సహకారంతో కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన కరాటే వేసవి శిక్షణ శిబిరాన్ని మంగళవారం మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు క్రీడాకారులకు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. వేసవి శిబిరంలో ప్రత్యేకంగా కరాటేలో మెలకువలు నేర్చుకొని పరిణితి సాధించి జిల్లా రాష్ట్ర, జాతీయ స్థాయిలో గజ్వేల్‌కు మంచిపేరు తేవాలన్నారు. ముఖ్యంగా బాలబాలికలు స్వీయ రక్షణకు కరాటే ఎంతో ఉపయోగకరమన్నారు. అలాగే జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింలు మాట్లాడుతూ బాలబాలికలు విద్యతో పాటు అన్ని రంగాలలో నైపుణ్యాన్ని కలిగి వుండాలన్నారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థినులకు ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడానికి కరాటే శిక్షణ ఎంతో అవసరమన్నారు. తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని సూచించారు. సిద్దిపేట జిల్లా కరాటే అసోసియేషన్ కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ ప్రతి రోజు



ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు ప్రత్యేక శిబిరం తరగతులు ఉంటాయని చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు యువత క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆం ్ఎస్ యువ నాయకులు ఎన్ సీ సంతోష్, కరాటే శిక్షకులు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విలేజ్ హెల్పర్ కుటుంబానికి ఆర్థిక సహాయం.



నవతెలంగాణ-తొగుట

విద్యుత్ షాక్‌కు గురై విలేజ్ హెల్పర్ మృతి చెందడం బాధాకరమని పెద్ద మసాన్ పల్లి సేవా కమిటి సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం బండారు పల్లి గ్రామానికి చెందిన బుచ్చక్క మహేందర్ గత నెల 3వ తేదీన విద్యుత్ షాక్‌కు గురై ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 25 రోజుల తర్వాత పరిస్థితి విషమించి మృతి చెందిన విషయం తెల్సిందే. ఈ విషయం తెలుసుకున్న పెద్ద మసాన్ పల్లి సేవ సమితి సభ్యులు మహేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.6 వేలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికునిగా మహేందర్ గ్రామ ప్రజలకు మంచి సేవలు అందించారని కొనియాడారు. ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందడం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

వైభవోపేతంగా కాశీ విశ్వనాథుడి రథోత్సవం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని శ్రీ కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో గత రెండ్రోజులుగా జరుగుతున్న కళ్యాణ మహెూత్సవంలో భాగంగా మంగళవారం కాశీ విశ్వనాథుడి రథోత్సవ ఘట్టాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తుల విగ్రహాలతో అలంకరింపబడిన రథాన్ని ఆలయం నుంచి దుబ్బాక పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో ఊరేగింపు చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ వెనిశెట్టి సుభాష్, ప్రధానార్చకుడు మఠం సిద్ధిరాములు, కాశీ విశ్వనాథ ఆలయ కమిటీ సభ్యులు, దుబ్బాక పట్టణవాసులు పాల్గొన్నారు.

కార్మికుల పక్షపాతి సీఎం కేసీఆర్



నవతెలంగాణ-చేర్యాల

కార్మికుల పక్షపాతి సీఎం కేసీఆర్ అని వారికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అనంతుల మల్లేశం అన్నారు. భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బీఆర్‌టీయూ) జిల్లా కార్యదర్శి ముస్త్యాల గణేష్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల కార్మిక లబ్ధిదారుల కుటుంబాలకు లేబర్ బోర్డు ద్వారా మంజూరైన మరణ, వివాహ, ప్రసూతికి సంబంధించిన చెక్కులను మంగళవారం ఎంపీపీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీల చేతుల మీదుగా వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు గూడూరు బాలరాజు, బీఆర్‌టీయూ మండల అధ్యక్షులు కంతుల రాజు, మండల ప్రధాన కార్యదర్శి కొలిపాక మధు, బీఆర్ ఎస్‌వి అధ్యక్షులు రాజశేఖర్, కార్మిక సంఘం నాయకులు పోలోజు బాలరాజు, కర్రె నర్సింలు, భూమిని భాస్కర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ సేవలు



నవతెలంగాణ-సిద్దిపేట

వెలిశాల పోషినాథం-పద్మ సహకారంతో అన్న పూర్ణేశ్వరి నగర్‌కు చెందిన నిరుపేద వధువు తమునూరు భవాని వివాహానికి కాళ్లు కడిగే చెంబు, తాంబాలం, నేతి లక్ష్మి నారాయణ జ్ఞాపకార్థం వారి మనుమలు నేతి వేణు, నేతి రాజు సహకారంతో పట్టణ నిరాశ్రయ ఆశ్రమంలో అన్నదానం చేసినట్లు వాసవి క్లబ్స్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అరవపల్లి హరికిరణ్, కార్యదర్శి చకిలం రవి, పీఆర్వో అయిత శంకర్, అల్లాడి వెంకటేశం, నేతి ఉమారాణి, నేతి స్వాతి, ప్రత్యూష,అనీష్ పాల్గొన్నారు.

దళిత బంధులో మండలం వాటా ఎంత

నవతెలంగాణ-నంగునూరు : 1100 మంది దళిత బంధు స్కీములో నంగునూరు మండలం వాటా ఎంత అని బహుజన్ సమాజ్ పార్టీ కార్మిక విభాగం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఏటి ఆంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి దళిత బంధు స్కీంను అంబేద్కర్ సచివాలయం ప్రారంభోత్సవం రోజు సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రకటించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 1100 మందికి ఈ స్కీం ద్వారా ఉపాధి కల్పిస్తున్నామని తెలియజేశారన్నారు. గతంలో చూసినట్లయితే దళిత బంధు స్కీంను చిన్న కోడూరు మండలంలో కొన్ని చిన్న చిన్న గ్రామాలను ఎంపిక చేశారని ఆరోపించారు. సిద్దిపేట రూరల్, అర్బన్ మండలాల్లో కూడా చిన్న చిన్న గ్రామాలను ఎంపిక చేసుకొని కొంతమంది బీఆర్ఎస్ పార్టీ లీడర్లు, నాయకులకు ఈ దళిత బంధువులు ఇవ్వడం జరిగిందన్నారు.

జన్మదిన వేడుకలకు హాజరై నాయకులు



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ విభాగం సీనియర్ నాయకులు రాపోలు రూప-సుదర్శన్ గౌడ్ కూతురు వేదాన్షి జన్మదిన వేడుకలు గజ్వేల్ లోని ప్రయివేట్ ఫంక్షన్ హల్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, మర్కుక్ బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, గజ్వేల్ ఎఎంసీ చైర్మన్ మదాసు శ్రీనివాస్, అంగడికిష్టాపూర్ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్, ఎంపీటీసి గోలి నరేందర్ లు హజరై చిన్నారి వేదాన్షికి దీవించారు. ఈ కార్యక్రమంలో అంగడికిష్టాపూర్ ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, నాయకులు దుద్దెడ నర్సింలు గౌడ్, ముద్రాతి బాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కుమ్మరి కనకయ్య, రవీందర్ రెడ్డి, రాముగౌడ్,గడీల రాంచంద్రం, కర్ణాకర్, లింగని నాగరాజు, తదితరులున్నారు

ప్రమాదవశాత్తు మీర్జాపూర్ వార్డ్ మెంబర్ మృతి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రమాదవశాత్తు మంగళవారం గోడకూలి మీర్జాపూర్ వార్డు మెంబర్ బదనపురం అనూష (30) మృతి చెందారు. అక్కన్నపేట మండలంలోని సోమాజి తండాలో కూలిన ఇండ్లలో చలాక తీసుకుంటున్న క్రమంలో గోడకూలినట్లు స్థానికులు తెలిపారు. ఎంపీపీ లకావత్ మానస సుభాష్, గ్రామ సర్పంచ్ తరాల లతా మహేందర్, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులు పున్నబోయిన శ్రీనివాస్ ఆస్పత్రికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రమాద తీరును అడిగి తెలుసుకున్నారు.

చేర్యాలలో తూనికల కొలతల అధికారుల తనిఖీలు



నవతెలంగాణ-చేర్యాల : చేర్యాల పట్టణ కేంద్రంలోని కడవేరుగు గ్రామానికి వెళ్లే దారి పక్క నున్న రాజస్థాన్ స్వీట్ హౌస్ లో ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువ అమ్ముతున్నారన్న సమాచారం మేరకు మంగళవారం జిల్లా తూనికల కొలతల అధికారి శ్రీనివాస్ రెడ్డి తన సిబ్బందితో కలిసి సంబంధిత స్వీట్ హౌస్ ను తనిఖీ చేసి విచారించారు. ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువ రేటుకు అమ్ముతున్నారని తేలడంతో ఆ షాపుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మార్పీ రేట్ల కంటే అధిక రేట్లకు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతోపాటు జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

పలు అభివృద్ధి పనులకు నేడు ప్రారంభోత్సవాలు

నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు బుధవారం ప్రారంభోత్సవాలు చేయనున్నారని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, రాష్ట్ర ఆయిల్ ఫామ్ వెల్ఫేర్ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి లు తెలిపారు. గ్రామ సర్పంచ్ చౌడుచెర్ల మమతా జయపాల్ రెడ్డి,ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్, సోసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.